అమృతాంజనీవారి
త్రామరమంధు
Amrutanjan
RINGWORM OINTMENT
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 37 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 8-5-1958 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

రాష్ట్రప్రభుత్వపు ఖర్చులలో రు 12 లక్షలు తగ్గించే సూచనలు

'20 ఏళ్లపిమ్మట దేశంలో యజమానులు పనివారు అనే ప్రత్యేక కులాలు ఉండవు'

నెహ్రూచే సహకార రాజ్య స్వరూప చిత్రణ

న్యూఢిల్లీ, మే 6: 20 సంవత్సరాల పిమ్మట యజమానులు, పనివారు అనే ప్రత్యేక కులాలు ఉండవని, సహకార కామన్వెల్త్‌గా, భారతదేశ స్వరూపాన్ని చిత్రిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

అలాంటి సహకార కామన్వెల్త్ స్థాపనకు కాంగ్రెస్ ఆ పని ఉద్దేశించిందని పారిశ్రామిక వేతల అఖిల భారత సంస్థ రజతోత్సవ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ నెహ్రూ చెప్పడిచేశారు. దీనినే తిరువాతి సామ్యవాద సమాజంగా తిరిగి నిర్దేశించటం జరిగిందన్నారు.

యాజమాన్యంలో భాగస్వామ్యం వహించేందుకు పిలుగా కార్మికులకు తగు శిక్షణ యివ్వాలంటూ, యీ సమావేశం అధ్యక్షుడు శ్రీ జ. డి. పోమానీ చేసిన సూచనకు ప్రధాని హర్షం వెలిబుచ్చారు. ఈ విషయంలో తాను యింతో ఆడుగు ముందుకువెళ్ళి, యజమానులకు గూడా ఆదేవిధమైన శిక్షణ యివ్వాలని సూచిస్తున్నానన్నారు. ఎవరైనప్పటికీ ముఖ్యంగా యజమాని అయినవాడు ఏదో ఒక సంస్థలో కార్మికునిగా పనిచేసిఉండి, పనివారిని ఎదుర్కొంటున్న యిబ్బందులు ఏమిటో స్వయంగా తెలిసివంటి అనుభవం సంపాదించి ఉంటే చేతిప్పు, అలాంటి వ్యక్తి, యజమానిగా ఉండరాదని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు. ఇందులో విప్లవాత్మకమైనదేది లేదనీ, బాగా అభివృద్ధిచెందిన అనేక దేశాల్లో యీ పద్ధతి అమల్లో ఉన్నదని ప్రధాని చెప్పారు. యాజమాన్యానికి సంబంధించిన ఒక పారిశ్రామిక పాఠశాలలో శిక్షణ గడించిన దానికంటె, స్వయంగా కార్మికునిగా పనిచేసి గడించిన అనుభవం చాలా గొప్పదనీ, దానివల్ల ఎక్కువ ఉపయోగం ఉంటుందనీ వివరించారు.

నవభారత నిర్మాణకృషిలో, మూడవ కీలకంగా దేశంలో సమృద్ధమైన వాతావరణాన్ని కల్పించటంకోసం, పారిశ్రామిక వేతలు సహకరించాలని కోరుతూ యీ యాజమాన్యంలో తమవంతూ భాగస్వామ్యం ఉన్నట్లు ప్రజలు భావిస్తేగాని, లేక పోతే, ప్రస్తుతం ఆర్థిక ప్రణాళిక దెబ్బతినక తప్పదని ప్రధాని హెచ్చరించారు.

అభివృద్ధి కృషి విస్తారంగా కొనసాగేటట్లు పన్నులవిషయంలో ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించాలన్న శ్రీ పోమానీ సూచనను ప్రస్తావించి శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు:

"రెండవ ప్రణాళిక అవసరాలదృష్ట్యా పన్నులు అధికంగా ఉండక తప్పదు. అయినా ప్రభుత్వం పారిశ్రామిక వేతల అభిప్రాయాలను శ్రద్ధగా పరిశీలిస్తుంది. బాగా ఉన్నవారు, లేనివారి మధ్యగల అంతరాన్ని యింకా పెరగకుండా నిరోధించటంకోసం, ఆర్థిక ప్రణాళికలో ప్రభుత్వం కల్పించుకోక తప్పదు.

దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం లభించిన తరువాతి, కోటాను కోట్ల ప్రజల్లో ఎలాంటి కోరికలు, ఆశలు భావాలు బయలుదేరాయో, అర్థంచేసుకోటానికి, పారిశ్రామిక వేతలు ప్రయత్నించాలి. ఈ ప్రజలకు అందరికీ, తినేందుకు తిండి, కట్టుకోటానికి గుడ్డ గూడా లభించని దురవస్థలను ఒక్కసారి గమనించండి.

ఈ సమస్యలు మామూలుగా వాటంతటఅవే పరిష్కారంఅవుతాయని విడిచిపెట్టి, చూస్తూ ఊరుకు నేందుకు వీల్లేదు. అల్లాఅని తాహతుకుమించి ఏమీ చేయటానికిగూడా అవకాశంలేదు.

ఈ పరిస్థితిని సమన్వయపరచాలనే ప్రణాళిక ఆశిస్తున్నది.

మన పారిశ్రామిక వ్యవస్థను పరిశీలించినప్పుడు ప్రపంచంలోని కొన్ని కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తున్న విసవాత్మక పరిణామాలను గమనించాలి.

పారిశ్రామికవేత్తలు దూరదృష్టితో కృషిచేయాలి

ఈ పరిస్థితినిబట్టి ఆలోచిస్తే మనదేశం ఏకాభిప్రాయం మార్గంలో పోతున్నట్టు స్పష్టంఅవుతుంది. అది నష్టంతీసుకుండా ఉండటంలేదు. కొత్తతరహాసంఘాలు గూడా లేకుండా వ్యక్తిగతంగా ఉంటున్నదని భావన, మనలను తప్పుదారిని పట్టించే అవకాశం ఉంది.

పారిశ్రామిక వేతలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఒక లక్ష్యంతో కృషిచేయాలి.

అణు, ఉదజనిశక్తులు మానవశ్రేయస్సుకోసం ఉపయోగిస్తమయ్యేనాటికి, దేశ స్వరూపం ఎట్లా ఉండేదో మనము దర్శించాలి. మరో 20 సంవత్సరాలకు యిది సాధ్యం అవుతుందని భావిస్తున్నారు.

ఈవిధమైన భావన ప్రగతికి తోడ్పడుతుందని నేను ఆశపడుతున్నాను. అయినా ఒక్కొక్కప్పుడు నేను ఆదేవిధంగా ఆలోచిస్తాను.

అవకాశాలంటే ఎవరికి!

నిర్మాణాత్మకమైన వ్యవస్థలలో సంఘటనలు కల్పించాలనేయజమానుల వాదనను ప్రస్తావించి ప్రధాని యిలా అన్నారు. ఈఅవకాశాలు ఎవరికోసం? అవకాశాలంటే ఎవరికోసం? అందరికీనా? లేక జనాభా అందరికీనా?

ఒక అవకాశం ఎంతమందికి ప్రయోజనకరంగా ఉంటుందనే దాన్నిబట్టే అవకాశంయొక్క ఉపయోగాన్ని నిర్ణయించాలి.

అవకాశాలుంటే చాలామంది మంచి శాస్త్రజ్ఞులు అయ్యేవారే!

గ్రామాలకు వెళ్లినప్పుడు ఈ అవకాశాలు లోపమే వారు కనిపిస్తుంది. పరిణతి అయిన అవకాశాలేగనక కల్పిస్తే మన ప్రజాభాగాలో వందలు వేలు, ఉత్తమ శాస్త్రజ్ఞులుగాను, రాజకీయ వాదులుగాను తయారైవుండేవారే.

అనుమతి లేకుండా భూముల సాగు

ఆరు నెలల జైలు శిక్ష: త్వరలో బిల్లు

ముంగండు, మే 7: అనుమతిలేకుండా భూములను సాగుచేసే వారికి 6 నెలల జైలు శిక్ష విధించడానికి అధికారం యిచ్చే ఒక బిల్లును ప్రవేశపెటదలిచామని రెవన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు చెప్పారు.

పాతిగన్న పరంగ్రామంలోనిర్మించిన పేరిదర్ల రామాయమ్మ పాఠశాలా భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజు అధ్యక్షుడు వహించారు.

శ్రీ పి. వి. నరసింహారావు పతాకావిష్కరణ చేశారు. శ్రీ పేరిదర్ల సుబ్బరాజు మంత్రికి సూతిన వస్త్రాలు సమర్పించారు. శ్రీ గన్నవరపు వెంకట శివరామ భాస్కరరావు స్వాగతప్రశ్నలు సమర్పించారు.

మంత్రి మాట్లాడుతూ గోదావరి నీరు తక్కువగా ఉన్నందున కొన్ని ప్రాంతాలవారికి రెండవపంట సాగుకు అనుమతించామనీ, కొందరు అనుమతి లేకుండా సాగుచేశారనీ ఇటువంటి వారిని 6 నెలలు జైలులో పెటడానికి వీలుగా బిల్లు తేదలచామనీ చెప్పారు.

కడిశాలువపై నిర్మించిన వంతెనకు శ్రీ వెంకట్రావు ప్రారంభం జరిపారు. నరేంద్రపురం - చెల్లంపూడి గ్రామాలకు మధ్యగా ఈకాల్వ ప్రవహిస్తున్నది. అక్కడ జరిగినసభకు శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. శ్రీ సుబ్రహ్మణ్యం వందనమర్పించారు.

కొన్ని శాఖల విషయంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి సంఘం సిఫార్సులు

ప్రస్తుతం ప్రధానాధికారుల కార్యాలయాల వ్యవహార నిర్వహణ తీరు పరిశీలన

["ఆంధ్రపత్రిక" ప్రతినిధి]

హైదరాబాదు, మే 7: పరిపాలనా నిర్వహణలో ఖర్చులను తగ్గించే మార్గాలను సూచించేందుకు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షుడుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంఘం కొన్ని శాఖల సందర్భంలో తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికలోని సూచనలను ప్రభుత్వం అమలుజరిపితే దాదాపు రు 12 లక్షలు కలసివస్తుంది. వివిధశాఖల ప్రధానాధికారుల కార్యాలయాలలో వ్యవహార నిర్వహణతీరును ఇప్పుడు ఈ సంఘం పరిశీలిస్తోంది.

పచివాలయాలలో ఖర్చుల తగ్గింపు, పురవ్యవస్థీకరణ సూచనలను శ్రీ బ్రహ్మానందరెడ్డిసంఘం ఇదివరకే ప్రభుత్వానికి సమర్పించింది. ఆ సూచనలను ప్రభుత్వం ఆమోదించింది. వాటిని అమలు జరుపుతున్న ఫలితంగా దాదాపు రు 12 లక్షల ఖర్చు కలిసివచ్చే అవకాశం ఉన్నది. ఆసిఫార్సుల ఫలితంగానే పచివాలయంలో డిప్యూటీ కార్యదర్శుల హోదాల వాలుపుడ్యోగాలను ప్రభుత్వం రద్దు చేసి అన్ని రకాల హోదాలలోనూ దాదాపు వందమంది శాశ్వతోద్యోగులను తగ్గించింది.

ఇవాళ్ళ పత్రికల ప్రతినిధులకు ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ సంగతి చెప్పారు. ఇంతవరకూ రెవన్యూ శాఖ, విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయం, పోలీసుశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయం తదితర కార్యాలయాలలోని స్థితిగతులను పరిశీలించేపనిని తమసంఘం పూర్తిచేసిందన్నారు.

వివిధశాఖల ప్రధానాధికారుల కార్యాలయాలలో వ్యవహార నిర్వహణతీరును పరిశీలించేపనిని ఈ నెలాఖరుకు ఈ సంఘం పూర్తిచేస్తుంది.

ఈసంఘం చేసేసూచనలను అమలు జరపడం ఫలితంగా, కొన్నిశాఖలలో కొంతమంది ఉద్యోగులను తగ్గించక తప్పదనీ, అయితే, అవసరంగా ప్రజల డబ్బును ఖర్చుచేయడం చేరంకనుక, కేవలం కొంతమందిఉద్యోగాలను తగ్గించేసూచనలు చేయడమే తమసంఘం చేయవలసిన పనికాదనీ, ప్రభుత్వంచేసే ఖర్చును క్రమబద్ధంచేసి అనవసరఖర్చు తగ్గించేసూచనలు చెయ్యడమేఈసంఘం చేయవలసినపని అని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఇంకా ఇట్లాఅన్నారు: "ఉద్యోగుల జీవితంలో పీలైనంత తక్కువ ఇబ్బంది కలిగించేటట్లు సాధ్యమైనంతవరకు క్రమంగాఉద్యోగులతగ్గింపు కార్యక్రమాన్ని అమలు జరపడానికి ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుంది. ఇప్పుడు తగ్గించే ఉద్యోగులను ఇకముందు వచ్చే ఖాళీలలో నియమించేందుకు శ్రద్ధ వహిస్తారు. కొన్ని కార్యాలయాలు ఇప్పటికంటే బాగా, సమర్థవంతంగా పని చెయ్యాలంటే వాటిలో ఇంకా కొంతమంది ఉద్యోగులను నియమించడం అవసరమని విచారణ సందర్భంలో ఈ సంఘానికి తెలిసి వచ్చింది కనుక, ఇప్పుడు కొన్ని శాఖలలో తొలగించే ఉద్యోగులను ఇతరశాఖలలో వచ్చే ఖాళీలలో నియమించడం సులభమే అవుతుంది."

"పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయానికి సంబంధించినంతవరకూ మితి వ్యయకొనికి వీలుగా ఈ సంఘం చేయదగు సూచనలేమీ కనిపించలేదు. తన నిబ్బందిని పునర్వ్యవస్థీకరించడం ద్వారా కొంత ఖర్చు కలిసివచ్చే యేర్పాటు పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలే చేశారు."

"ఏదో అక్కడక్కడ కొంత ఖర్చు కలిసి వచ్చేయేర్పాటు చేయడంకంటే ప్రణాళికా బద్ధమైన ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా పరిపాలనా నిర్వహణ నిబ్బందిని మార్చడం ఎక్కువ ముఖ్యం. త్వరలోనే ఈ సమస్యను ప్రభుత్వం ఎదుర్కొనవున్నది. ఈసంగతిని దృష్టిలో పెటుకుని పరిపాలనా నిర్వహణ నిబ్బందిని పామర్తి న్నిఎక్కువ వచ్చేనే యేర్పాటును ప్రభుత్వం చేస్తోంది. పరిపాలనా నిర్వహణ వ్యవహార లాంఛనాలను తగ్గించి పని తొందరగా తెమిలేందుకు వీలయినంతవరకే కొన్ని నిర్ణయాలు ఇటీవల కార్యదర్శుల సమావేశంలో జరిగినవి."

"ఆర్థికంగా యేర్పాటుచేయ సంకల్పించిన పంచాయతీ సమితులపై ప్రభుత్వం చాలా ఆశపెట్టుకొన్నది. పంచాయతీ సమితులకు ప్రభుత్వం అధికారాలు ఇవుంది. లోపాలు కేవలమే ఎటువంటి అవకాశాలూ లేకుండా ఉండేందుకు ఆయాశాఖలలో కట్టుదిటంగా పంచాయతీ సమితులు ఏర్పాటవుతాయి. వాటికి అవసరమయ్యే అధికారాలన్నింటినీ ప్రభుత్వం ఇస్తుంది. పంచాయతీ సమితులు పారపాటున కొన్ని తప్పులు చేసి ఆ అనుభవంద్వారా సంగతి పనిచేయటం తెలుసుకు చేసినికి కూడా ప్రభుత్వం సిద్ధమే. అధికార వికేంద్రీకరణ—పరిపాలనా నిర్వహణపద్ధతిలో వికేంద్రీకరణకు ఈ పంచాయతీ సమితులను ఏర్పాటుచేయడం ప్రారంభికృషి.

"తక్కువ వేతనాల ప్రభుత్వోద్యోగుల బాధలను కనికరాలనూ తొలగించడానికి చేయదగినదంతా చేద్దామనే కోరిక అందరి ప్రభుత్వానికి ఉన్నా, సులభ పరిష్కారమార్గమేమీ కనిపించనంతటి కష్టసమస్య ఇది. ఒకసంగతి చూడండి. రాష్ట్రప్రభుత్వం మొత్తం బడ్జెట్ రు 63 కోటలో రు 20 కోటు, అంటే సూటికి రు 33 గజెటెడ్ హోదాకు లోపు హోదాగల ఉద్యోగుల వేతనాలకింద ఖర్చవుతోంది. అది అటూఉండగా ప్రణాళికలోని ప్రాజెక్టులకూ అభివృద్ధి పథకాలకూ ప్రభుత్వం డబ్బు సమకూర్చాలికదా."

కేంద్రప్రభుత్వ వైఖరి

"ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరివల్ల ఈ సమస్య ఇంకా క్లిష్టతరమవుతోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల స్థితిని పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం నియమించి వేతన నిర్ణాయక సంఘాలు ఆ సమస్యతోపాటు రాష్ట్ర ప్రభుత్వ వాన్ గజెటెడ్ ఉద్యోగుల వేతనాల కోరికలనుకూడా పరిశీలించేయేర్పాటు చేయడం అవసరమని ఆంధ్రప్రదేశ్ తో సహా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలూ ఆడుగుతున్నవి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలకూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలకూ అంతా ఎక్కువ తేడా ఉండరాదు. ఎన్నిసార్లు ఈ సంగతిని స్పష్టంగా వివరించినా, జరగవ్వాల్సిన సంఘం విచారణాంశాలను కేంద్రప్రభుత్వం విస్తృతం చేయడం అనేది జరగలేదు.

"వాన్‌గజెటెడ్ ఉద్యోగుల వేతనాల స్థితి విచారణ సంఘం ఈ నెలాఖరుకు పూర్తిగా యేర్పడి పనిని ప్రారంభిస్తుంది. ఈ సంఘంలో ప్రతిపక్షాలకు చెందిన శాసనసభ్యులకుకూడా ప్రాతినిధ్యం ఇచ్చే అవకాశం ఉన్నది. ఈ సంఘంలో వాన్ గజెటెడ్ ఉద్యోగుల ప్రతినిధి ఉండడం వారికి అంతఅనుకూలంగా ఉండదు. అయినా ఈ సంఘం దృష్టికి ఉద్యోగుల సంఘం తెచ్చే అన్ని అంశాలనూ వివరంగా పరిశీలించటం జరుగుతుంది. విచారణ సంఘంలో ఉద్యోగుల ప్రతినిధికి ప్రాతినిధ్యం ఇవ్వటం మన హోదా మీగతా ఈ సంఘం విచారణ వ్యవహారమంతటిలోనూ ఉద్యోగులకు అన్ని విధాలా సంబంధం కలిపిస్తాము."

కాంగ్రెసు పార్లమెంటరీపక్ష సభ్యులతో నెహ్రూచర్చలు

న్యూఢిల్లీ, మే 6: కాంగ్రెసు పార్లమెంటరీపక్ష సభ్యులతో ఆడపాతిడిపా చర్చలు జరుపుతూ ఉండాలని శ్రీ నెహ్రూ నిశ్చయించారు. ప్రస్తుత సమస్యలపై వీరు స్వేచ్ఛగాగాను, నిస్సంకోచంగాను చర్చలు జరుపుకుంటారని తెలుస్తున్నది.

ప్రతివారం 12 మంది చొప్పున పార్టీ సభ్యులను పిలిచి ఏ అంశంపైనా వారి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలనీ, ఆయా సభ్యులు యెదుర్కొంటున్న ఇబ్బందులను సమస్యలనుగురించి వారితో స్వేచ్ఛగా చర్చించాలనీ శ్రీ నెహ్రూ ఉద్దేశిస్తున్నారు.

నిచ్చే పార్లమెంటు సమావేశంనుంచి ఈ చర్చలు ప్రారంభం అవుతవి. కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు ఈ ప్రతిపాదనపట్ల హర్షం వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

మాలటావ్ ప్రవాసం అంతమా!

న్యూయార్క్, మే 6: ప్రస్తుతం బ్రిటన్ మంగోలియాలో 'ప్రవాసం' లో ఉన్న మాజీ విదేశాంగమంత్రి శ్రీ వ్యాచెస్లావ్ మాలటావ్‌ను మాస్కోకు తిరిగిరమ్మని సోవియెట్ ప్రభుత్వం ఆదేశించినటు 'న్యూస్ వీక్' పత్రిక ఈ వేళ ప్రకటించినది.

శ్రీ లియాన్ వాల్కాన్ రచించిన వ్యాసంలో ఇలా ఉన్నది: "పాలిన్ అనుయాయులుగా ఒక్కరు కూడా మిగిలి ఉండకుండా చేయడానికి శ్రీ కృష్చేవ్ ఆయనను రప్పించారని కొన్ని పశ్చిమ దేశాలవారు, సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ అధిష్ఠానవర్గంలో ఉన్న కొలదిమంది మాలటోవ్ సహచరులు ఆయనను తిరిగి అధికారంలోనికి తీసుకొని రావడానికి ప్రయత్నిస్తున్నారని మరికొందరు భావిస్తున్నారు."

చిన్న చిన్న పనులను కంట్రాక్టర్లకు ఇవ్వవద్దు

నాగార్జునసాగరం ప్రాజెక్టు కార్మికుల విజ్ఞప్తి

హైదరాబాదు, మే 6: లోగడ ఇచ్చిన హామీలకు విరుద్ధంగా, చిన్న చిన్న పనులనుకూడా పెద్ద పెద్ద కంట్రాక్టర్లకే కంట్రాక్టులు కాగారువ సాగరం ప్రాజెక్టు నిర్వహణ మండలి అధికారులు ఇస్తున్నారనికాగార్జునసాగరం ప్రాజెక్టు మజ్‌దూర్ సంఘంఅధ్యక్షుడు తిరివిజయపురిలో కాగారువ సాగరం డామ్ నిర్మాణం స్థలంవద్ద జరిగిన మే దినోత్సవ సభలో కార్మికులు ఆక్షేపించారు. చిన్న చిన్న పనులను నేరుగా కార్మికులకే ఇస్తామని అధికారులు లోగడ వాగ్దానం చేశారట. కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వెంకటరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

కేతనాలలో నేడాలను తొలగించవలసినదిగా ప్రధాన ఇంజనీరు జారీచేసిన ఉత్తరువును అమలు జరపవలసినదిగా అధికారులను కోరుతూ ఒక తీర్మానం చేశారు.

చాలా కాలంగా కార్మికులు అడుగుతున్న కోరికలు నెరవేరేందుకూ, ఉద్యోగాలు వదిలి వెళ్ళే కార్మికులకు పక్రమంగా లంచవలసిన బాకీలు లభించే యేర్పాటు చేయవలసినదిగా కార్మిక పక్షాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

జపాన్‌నుండి ఎనభై లక్షల డాలర్లు బుణం

న్యూఢిల్లి, మే 6: జపాన్‌కు ముడి ఇనుం ఎగుమతి ఒప్పందంలోని షరతులు ప్రకారం, భారత దేశానికి జపాన్ ప్రభుత్వం తమ ద్రవ్యమూలధనంలో ఎనభై లక్షలు డాలర్ల బుణం ఇస్తుందని లోక్‌సభలో శ్రీ సదగన్న ప్రశ్నకు ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ వి. ఆర్. భగత్ సమాధానం ఇచ్చారు.

కేంద్రంలో 1957-58 లో రు 24 కోట్ల పొదుపు

కొన్ని పథకాల వాయిదా, కొన్ని ఉద్యోగాల రద్దు ఫలితం

న్యూఢిల్లీ, మే 7: కొన్ని ప్రాజెక్టులను పూర్తిగా వాయిదా వేయడం, మరికొన్నింటిని కొంతవరకే చేయడం, లేదా పూర్తిగా విడనాడడంవల్లనూ, కొన్ని ఉద్యోగాలను రద్దుచేయడం, లేదా భర్తీ చేయక పోవడం వల్లనూ 1957-58 లో రు 24.07 కోట్లు పొదుపు అయిందని లోక్‌సభలో శ్రీ డి. సి. శర్మ ప్రశ్నలకు అడిగినప్రశ్నలకు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ సమాధానం ఇచ్చారు. ఇదివరలో లోక్‌సభలో చెప్పినదానికన్నా ఈ మొత్తంతక్కువే అన్నారు. మొదటి అంచనాలు తాత్కాలికమైనవనీ, పొదుపుఉద్యమ ఫలితాలను పూర్తిగా తరిచి చేసి ఖచ్చితమైన అంకెను తామిచ్చామనీ ఆయన తెలిపారు.

ఈ సంవత్సరంలో వివిధశాఖలలోని పొదుపు వివరాలను తెలిపే నివేదికను ప్రధాని లోక్‌సభముందు ఉంచారు. రైల్వేశాఖలో రు 18.86 కోట్లు, ఇనుము, ఉక్కుశాఖలో రు 1.47 కోట్లు పొదుపు అయినట్లు దీనివల్ల తెలుస్తోంది. అన్నింటికన్నా తక్కువ పొదుపుచేసింది సమాజ సంక్షేమశాఖ ఈ శాఖ పదకొండు రూపాయలు పొదుపు చేసింది.

ఒరిస్సా శాసనసభలో ప్రశాంతత

నాలుగు ప్రభుత్వ బిల్లుల ఆమోదం

భువనేశ్వర్, మే 6: ఒరిస్సా శాసనసభ ఇవ్వాళ ఉద్రేక పూరితమైన చర్చలు, ఆరోపణలు ప్రత్యారోపణలు, బలాబలాల ప్రదర్శనం ముగిసిన తరువాత కలుపుగోలుగా కాలుగు ప్రభుత్వ బిల్లులను ఆమోదించారు.

కొద్దివాటి చర్చ అనంతరం సభవారు ఒరిస్సా ఔషధవారణనిధి పరిరక్షణ బిల్లును, తూకాలు కొలతల అమలు బిల్లును ఆమోదించారు.

షేక్ అబ్దుల్లా నిర్బంధం

భద్రతామండలికి పాక్ ప్రతినిధి లేఖ

సమితి మే 6: షేక్ అబ్దుల్లా పునర్నిర్బంధాన్ని గురించి సమితిలోని పాక్ ప్రతినిధి శ్రీ అలీ ఖాన్ కాశ్మీరుడు భద్రతామండలి అధ్యక్షుడికి ఒక ఉత్తరాన్ని అందజేశారు. దాన్ని మండలి సభ్యులకు గూడా అందజేయవలసిందని కోరారు.

శ్రీ అలీఖాన్ ఈ ఉత్తరంలో ఇట్లా వ్రాశారు: భారతదేశం ఆక్రమణలో వున్న కాశ్మీర్ లో పాకుతున్న ఘోర పరిపాలనకు సంబంధించిన ఉదంతం ఒకటి జరిగింది. ఆఉదంతం షేక్ అబ్దుల్లా అరెస్టుకు సంబంధించింది. మా ప్రభుత్వం దాన్ని మీకు తెలియజెప్పవలసిందిగా నన్ను ఆదేశించింది.

భారతదేశం ఆక్రమణలో వున్న కాశ్మీర్ లోని కీలుబొమ్మ ప్రభుత్వం ప్రధాని బక్షీ గులాం మొహమ్మద్, షేక్ అబ్దుల్లాను అరెస్టు చేయకముందు ఢిల్లీకివెళ్ళి వచ్చారు. అందువల్ల షేక్ అబ్దుల్లాను తిరిగి నిర్బంధంలో పెటడం భారత ప్రభుత్వం అనుమతితో జరిగినట్లే తెలుస్తోంది.

కాశ్మీర్ రక్షణచట్టం 8 సెక్షన్‌ను ప్రయోగించి బక్షీగులాం మొహమ్మద్, షేక్ అబ్దుల్లాను నిర్బంధంలో వుంచారు. షేక్ అబ్దుల్లా పెద్దఎత్తు అల్లర్లను, విద్రోహకార్యాలను తిలపెట్టినట్లు ఆరోపించి, ఆయన్ను నిర్బంధంలో పెట్టారు.

1958 ఏప్రిల్ 30 ఈ ఆరోపణ జరిగింది. అంతకుముందు 5 రోజులక్రిందట బక్షీగులాం మొహమ్మద్ లండన్ టైమ్సు విలేకరితో ఏమిచెప్పారో పరిశీలిస్తే, ఈ ఆరోపణ పిట్టబూటకం అని తేలిపోతుంది. ఏప్రిల్ 25 న లండన్ టైమ్సు పత్రికలో బక్షీ చెప్పినమాటలు ఇట్లా పడాయి: అబ్దుల్లా విఫలుడైనారు' ఆయన్ను మేము విడుదలచేసినప్పుడు, ఏమిచెయ్యడమో, తోచక, విడుదల చేశాము. ఆ విడుదల తర్వాత కాశ్మీర్ లో అల్లర్లు బయలుదేరుతాయనుకున్నాము. కాని అటువంటి దేమీ జరగలేదు. అంతా మామూలుగా వుండిపోయింది. రాజకీయసభలు, సమావేశాలు జరగరాదని జారీచేసిన నిషేధాజ్ఞను ఆయన ధిక్కరిస్తాడనుకున్నాము. ఆయన ధిక్కరించలేదు."

కాశ్మీర్ రక్షణచట్టం 8 సెక్షన్ ప్రకారం నిర్బంధంలోపెట్టిన వారిని విచారణకు నుంచో పెటవలసిన అవసరం లేదు. ఇందువల్లగూడా ఈ కీలుబొమ్మ బక్షీప్రభుత్వానికి, తాను, శ్రీ అబ్దుల్లా మీద చేసిన ఆరోపణను సమర్థించుకోగల శక్తిలేదని, ఆ ఆరోపణ న్యాయసాక్షాల్లో నిల్వదని రూఢిఅయిపోతోంది.

1958 లో గూడా ఇదేపెత్తనమను అనుసరించి షేక్ అబ్దుల్లాను అరెస్టుచేసి 4 సంవత్సరాలపాటు విచారణలేకుండా ఖైదులో వుంచారు. ఆ 1958 లో శ్రీ అబ్దుల్లా విడుదలతో పుట్రలు పన్నుతున్నాడన్నారు. ఖైదులోంచి విడుదల అయివచ్చి, ఆఆరోపణను రుజువుచేసుకోవలసిందిగా శ్రీ అబ్దుల్లా భారత ప్రభుత్వాన్ని కోరారు.

"ఇప్పుడుగూడా షేక్ అబ్దుల్లాను అరెస్టుచేసి, అందుకు చెబుతున్న కారణాలు పట్టేపేలవంగాను, సమ్మదానికి వీల్లేనివిగాను వున్నాయి. నిజంగా కాశ్మీర్ లో అల్లర్లు జరిపిందడమే షేక్ అబ్దుల్లాభావం అయినటయితే ఆయన ప్రభుత్వం విధించిన నిషేధాజ్ఞలను ఉల్లంఘించే వుండేవారు, అటువంటి ఉద్దేశం షేక్ అబ్దుల్లాకు లేదనిపిస్తోంది. ఈ ఆరోపణ నిజమైతే ఆయన ఇచ్చిన పండుగ రోజున ఆయన ఇచ్చిన పండుగకు బదులుగా 1958 ఏప్రిల్ 25 లండన్ టైమ్సు విలేకరితో జరిపిన గోష్ఠిలోగూడా వ్యక్తంఅవుతూవుంది.

(3 వ పేజీ చూడుడు)

ప్రభుత్వవ్యాపారసంస్థలను క్రమబద్ధం చేసే శాసనం

ఫిరోజ్ గాంధీ సూచన: కృష్ణమీనన్ సంఘ పరిశీలన

["ఆంధ్రపత్రిక" ప్రతినిధి]

న్యూఢిల్లీ, మే 6: ప్రభుత్వ రంగంలోని వ్యాపార సంస్థల నన్నింటినీ క్రమబద్ధంచేస్తూ ఒక ప్రత్యేక శాసనాన్ని రూపొందించాలని శ్రీ ఫిరోజ్ గాంధీ చేసిన సూచనను కృష్ణమీనన్ సంఘం పరిశీలిస్తుంది.

ప్రభుత్వ వ్యాపార సంస్థల నిర్వహణ పరిశీలనకు శ్రీ కృష్ణమీనన్ అధ్యక్షతనిచ్చిన ఒక సంఘాన్ని ఏర్పాటు చేసినవిషయం పాఠకులకు తెలిసిందే. ఈ సంఘం నేడు సమావేశమై, ప్రాథమిక సంప్రదింపులు జరిపింది. తిరిగి విలు 9 వ నేదిన సమావేశం కానున్నారు. వీరు లోక్‌సభ అంచనాల సంఘం చేసిన సిఫార్సులను, శ్రీ ఫిరోజ్ గాంధీ వ్రాసిన లేఖను పరిశీలిస్తారు. శ్రీ గాంధీ లేఖకు కొంత ప్రాధాన్యం యిస్తున్నారు. ప్రభుత్వ వ్యాపార సంస్థలన్నింటిని క్రమబద్ధం చేస్తూ ప్రత్యేక శాసనం చేయాలని ఈ లేఖలో సూచించారు. ఈ సంస్థలను నిర్వహించే డైరెక్టర్లు అందరూ సంఘం సూచించినటు కాక, పూర్తకాలం పని చేసేవారుగా ఉండాలని శ్రీ గాంధీ తెలిపారు. ఇందువల్ల ప్రభుత్వోద్యోగ నిబంధనలను విరిగి కూడా వర్తింపజేయవచ్చునన్నారు. ఈ సంస్థల నిర్వహణపై ఆయాశాఖలకు, అధికారం ఉండాలనీ, సంస్థలు పనిచేస్తున్న తీరును పార్లమెంటుకు నివేదించాలనీ కూడా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతపు ఏర్పాట్లు ఈ విధంగా లేవు. ఉదాహరణకు ప్రభుత్వ వాణిజ్యసంస్థ నుండి ముడి ఇనుమును ఎగుమతిచేస్తున్న ఫరమ్ మంత్రి తెలిసికోవచ్చు. కాని ఈ విషయాన్ని పార్లమెంటుకు చెప్పాలనే నిర్బంధం ఏమీ లేదు. సాధారణంగా ఈ విషయం పార్లమెంటుకు చెప్పరు. ఈ సంస్థలకు ఇంత అధికారం ఇవ్వడం సమంజసంకాదని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు. పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో భారతీయ వైద్య శిక్షణా సంస్థ నిర్వహణను గురించి అడిగిన ప్రశ్నలవల్లకూడా ప్రస్తుత పరిస్థితి నల్లడి బోతోంది. ఈ సంస్థలలో అధికారులకు స్థానం ఇవ్వాలని అంచనాల సంఘం చేసిన సూచనలను మొదట అంగీకరించడంవల్ల ఆసిర పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఏ విషయంపైనా నిర్ణయం తీసికొనడంలేదు. కాని దీనిమీదృష్ట్యా ఈ విషయంలో త్వరలోనే నిర్ణయం తీసికోవాలి.

దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం

న్యూఢిల్లీ, మే 6: దక్షి

గంటల పంచాంగం

శ్రీవిలంబనామ సం॥ వైశాఖ బ॥ పంచమి
1958 సం॥ మే 8 గురువారం
సూ॥ పంచమి 6-58 పూషా 12-24
వర్జ్యం 20-39 ల 22-1 కు.
బు॥ షష్ఠి మే 9 శుక్రవారం
సూ॥ షష్ఠి 6-51 ఉషా 13-9 వర్జ్యం
17-24 ల 19-6 కు

ఆంధ్రపత్రిక

ఒడుదేయని యొనరించిన
పరవర యుత్రియా. తన మనంబున తగు దా
నాంబు నవి సేయుకునికి
పరాయణము పరమదర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీవిలంబనామ సం॥వై శాఖ బ॥.పంచమి
గురువారం

రాజ్యాధిపతుల సమావేశం

రాజ్యాధిపతుల సమావేశానికి అమెరికా ప్రజలు అంత సుముఖంగా లేరని, అయినప్పటికిని అధ్యక్షుడు ఐసెన్‌హోవరు, తాము అనుకూలంగానే వున్నట్లు విదేశాంగశాఖా కార్యదర్శి శ్రీ డల్లెస్ ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు చెందిన రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశంలో ప్రకటించారు. రాజ్యాధిపతుల సమావేశం ఫలప్రదం కాగలదని, ప్రాతిపదిక సమాలోచనల వల్ల స్పష్టమైతేనే అమెరికా, ఆ సమావేశంలో పాల్గొంటుందని శ్రీ డల్లెస్ విశదంచేశారు. చర్చనీయాంశాల జాబితాను తయారుచేయడంలో ప్రధానమైన ఏ ప్రపంచ సమస్యను వదలివేయరాదని, ప్రధానమైన సమస్యలన్నిటి పరిష్కారానికి ప్రయత్నం జరగాలని శ్రీ డల్లెస్ పునరుద్ఘాటించారు.

స్వల్ప విషయాలవల్ల రాజ్యాధిపతుల సమావేశం జరగడానికి అంతరాయాలు ఏర్పడరాదని అమెరికా విదేశాంగశాఖా కార్యదర్శి సూచించారు. పశ్చిమరాజ్యాలు ఆ భావంతోనే సోవియట్ విదేశాంగ మంత్రితో విడివిడిగా సంప్రతింపులు జరపడానికి అంగీకరించినవి. బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా రాయబారులతో విడివిడిగా గాక, అందరితో ఒకే పాటి సంయుక్త సంప్రతింపులు జరపాలని పశ్చిమ రాజ్యాలు కోరగా రష్యా అందుకు సమ్మతించలేదు. సంయుక్త సంప్రతింపులు జరపాలంటే బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా రాయబారులతోబాటు పోలెండ్, చెకస్లవేకియా రాయబారులు కూడా ఈ సంప్రతింపులలో పాల్గొనవలసి వుంటుందని సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో ప్రకటించారు. ఈ ప్రతిపాదనను పశ్చిమ రాజ్యాలు అంగీకరింపనందున, రాయబారులతో విడివిడిగానే సంప్రతింపులు జరుగవలసి వచ్చినది.

రాయబారులతో సంప్రతింపులు ఎలా జరగాలి అన్న విషయం మీదనే ఇంతవరకూ తృప్తికరమైన సమాధానం కుదరలేదు. ఈ సంప్రతింపులు విదేశాంగ మంత్రుల సమావేశానికి దోహదం చేయవలసి వుంటుంది. విదేశాంగ మంత్రుల సమావేశం రాజ్యాధిపతుల సమావేశానికి ఏర్పాట్లు చేయవలసి వుంటుంది. సంప్రతింపులు ప్రస్తుతం జరుగుతూవున్న తీరును చూస్తే రాజ్యాధిపతుల సమావేశం జరిగే అవకాశం వున్నట్లు కన్పించదు. చర్చనీయాంశాల మీదనూ, ప్రాదేశిక సంప్రతింపులు జరుగవలసిన పద్ధతుల మీదనూ సమాధానం కుదరని పరిస్థితులలో ప్రపంచ సమస్యల పరిష్కార పద్ధతులపై రాజ్యాధిపతుల మధ్య అంగీకారం కుదరడం అంత సులభంగా దు. చర్చనీయాంశాల్లో జర్మనీ ఏకీకరణను చేర్చడం గురించే రెండుపక్షాలమధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలున్నట్లు కన్పిస్తుంది. జర్మనీ ఏకీకరణను రాజ్యాధిపతుల సమావేశం చర్చింపరాదనే వాదన సమంజసమైనది కాదు. ప్రపంచ సమస్యలన్నీ ఈ సమావేశంలో చర్చకు రాక తప్పదు. వాటి పరిష్కారానికి రాజ్యాధిపతులు ప్రయత్నించక తప్పదు. కొన్ని సమస్యల పరిశీలనకే అయితే ఈ సమావేశం అవసరమే లేదు.

విద్యార్థులపై పోలీసు కాల్పులు

అలిఘర్, మే 7: కళాశాల ఆవరణలో ప్రదర్శనం చేస్తున్న అహిన్ కళాశాల విద్యార్థులపై నిన్న పోలీసులు తుపాకులు కాల్చినట్లు ఇక్కడికి చేరిన వార్తల ద్వారా తెలుస్తోంది. ఇద్దరు విద్యార్థులస్థితి ప్రమాదంగా కూడా వుందట.

కళాశాల కార్యదర్శులకు రెండవసారి ఎన్నిక జరుగుతుండగా విద్యార్థులు ప్రదర్శనం జరిపినట్లు సమాచారానికి ఉత్తరప్రదేశ్ సహకార, వ్యవసాయ మంత్రి శ్రీ మోహన్‌లాల్ గౌతం కూడా హాజరయినట్లు తెలిసింది. అలిఘర్ నుండి పోలీసులబృందాన్ని కళాశాలకు పంపారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు కూడా కనిపిస్తోంది.

కార్యవర్గం ఎన్నికలో 24 వ శ్రీ మాల్ ఖాన్ సింగ్‌ను కార్యదర్శిగా ఎన్నుకున్నారు. నిన్న మరల ఎన్నిక జరుగటంతో విద్యార్థులలో ఉద్రేకం కలిగింది.

చిన్న తరహా నీటివనరులు

న్యూఢిల్లీ, మే 6: దేశంలో చిన్న తరహా నీటివనరులు ఎంతవరకూ లాభదాయకంగా ఉన్నాయి అన్న విషయాన్ని గురించి పరిశీలించేందుకు ప్రభుత్వం ఒక నిపుణుల బృందాన్ని నియమించిందని ఆర్థికశాఖ ఉపమంత్రి, శ్రీ బి. ఆర్. భగత్ యీ వారం లోక్‌సభలో డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ అడిగిన ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

మధ్యప్రదేశ్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం

భోపాల్, మే 6: చిన్న ద్వారా జిల్లాలో పరాసియా నియోజకవర్గం నుంచి మధ్యప్రదేశ్ విధానసభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీకాళీ ప్రసాద్ కపహీయా లాల్ గెలుపొందారు.

ఆరు వేలపై చిలుకుమోట్ల తేడాతో వీరు స్వతంత్ర అభ్యర్థిని ఓడించారు.

వాతావరణం

మదరాసు, మే 7: నిన్న ఏర్పడిన వాయుగుండం, ఉత్తరదిశగా కదిలి ఇవ్వాళ ఉదయం మదరాసుకు 200 మైళ్లదూరంలో కేంద్రీకరించింది. దక్షిణ మైసూరులో విస్తృతంగానూ, కేరళ, మదరాసు రాష్ట్రంలో స్థానికంగానూ వర్షం పడింది. నిజామాబాదు, రామగుండంలలో అత్యధికోష్ణం 40 డిగ్రీలు నమోదు అయింది.

రేపు సాయంత్రం లోగా వాయుగుండం తీవ్రమై ఉత్తరంగా కదలవచ్చును. రాయలసీమ, కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోనూ తెలంగాణాలో కొన్నిచోట్ల స్థానికంగా వర్షించవచ్చును.

మదరాసులో 8 వ తేదీలోగా ఆకాశం మబ్బుగా వుండి ఒకటి రెండు జల్లులు అపరాహ్ణంలోగాని, రాత్రిగాని పడవచ్చును.

	గ	కి
కళింగపట్నం	24	28
గన్నవరం	39	27
కాకినాడ	33	28
మచిలీపట్నం	35	27
నెల్లూరు	34	26
నిడదవోలు	37	26
ఒంగోలు	35	27
విశాఖపట్నం	36	28
రేంటచింతల	39	26
అనంతపురం	37	25
ఆకోగ్యవరం	31	22
కడప	37	27
కర్నూలు	38	27
హైదరాబాదు	35	25
ఖమ్మం మెట్టు	38	27
మహబూబ్‌నగరం	37	—
నిజామాబాదు	40	27
రామగుండం	40	29
భద్రాచలంరోడ్	39	—
హనుమకొండ	39	27
మదరాసు	26	25
బెంగుళూరు	29	20
న్యూఢిల్లీ	41	14

మదరాసు, పశ్చిమంలో ఇవ్వాళ ఉదయం 8.30 కు 14.04 మిల్లీబార్ల నమోదయింది. అత్యధికోష్ణం 31 డిగ్రీలు, అల్పోష్ణం 23.02 డిగ్రీలు నమోదు అయింది.

కొరియాపై చర్చలకు 16 దేశాల సమావేశం

విదేశాల సైన్యాలు తొలగిన తరువాత జరపాలని చైనా కొరియాల సూచన

పెకింగు, మే 6: కొరియా వివాదం శాంతియుతంగా పరిష్కరించే నిమిత్తం రాయబారాలు నెరపడానికి కొరియా యుద్ధంలో పాల్గొన్న 16 దేశాలను సమావేశపరచాలని, విదేశాలు తమ సైన్యాలను కొరియానుంచి ఉపసంహరించిన తరువాతనే ఆ సమావేశం ఏర్పాటుచేయాలని చైనా, ఉత్తర కొరియాల ప్రభుత్వాలు ఈ రోజున ప్రతిపాదించినవి.

ఈ ఉభయ దేశాల ప్రభుత్వాలు ఇక్కడి బ్రిటిషు ప్రతినిధికి అందజేసిన లేఖలో పేర్కొనగా ప్రతిపాదించినవి. దానిని తిరిమ్మా 15 దేశాలకు కూడా అందజేయాలని చైనా కొరియాలు కోరినవి. కొరియాలో ఉన్న తమ సైన్యాలను ఉపసంహరించేవిషయంలో తమపై ఉన్న బాధ్యత నిర్వర్తించకుండా తిప్పించుకోవడానికి సమితి సైన్యాధికారవర్గం ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు ఆరోపించినవి.

విక్యరాజ్యసమితి పర్యవేక్షణ క్రింద కొరియాలో అంతిమ ఎన్నికలు జరపడానికి అంగీకరించేది లేదని స్పష్టంగా తెలియపరచమని కోరుతూ సమితి సైన్యాధికారవర్గం ఏప్రిల్ 9 తేదీని కమ్యూనిస్టు చైనా ద్వారా ఉత్తర కొరియాకు పంపిన లేఖకు ఇది సమాధానం.

"కొరియాలోని విదేశాల సైన్యాలను సంపూర్ణంగా ఉపసంహరిస్తే సైనికరహిత కొరియాను శాంతియుతంగా పరిష్కరించడానికి, స్వతంత్ర ఎన్నికలు జరిపే సమస్యను పరిష్కరించడానికి తగిన పరిస్థితులు నెలకొంటాయని చైనా, కొరియాలు తెలియపరచినవి.

కొరియా నుంచి చైనా తన సైన్యాలను ఉపసంహరించడం ఈ ఏడాది మొదట్లో ప్రారంభించినది.

కిస్టమస్ ద్వీపప్రాంతం

ప్రమాదం లేదని ప్రకటన

టోకియో, మే 6: పసిఫిక్‌లో క్రిసమస్ ద్వీపసమీపంలో ఉన్న ప్రాంతంలో ఏప్రిల్ 26 వ తేదీ తరువాతి విస్ఫోటనాలు నాశకరమైన ప్రయోగాలు సాగించడం ప్రమాదకరమని బ్రిటన్ లోగడ చేసిన ప్రకటనను రద్దు చేసినదని జపాన్ విదేశాంగశాఖ ఈ వేళ ప్రకటించినది. అణ్వస్త్ర పరీక్షలు సాగించే నిమిత్తం బ్రిటన్ ఆ అంతు విధించినది.

ఆ అంతును బ్రిటన్ క్రిందటి శనివారం రద్దుచేసినది.

బ్రిటిష్ ప్రభుత్వం తన నిర్ణయాన్ని లండన్‌లోని జపాన్ రాయబార కార్యాలయంద్వారా జపాన్‌కు తెలియపరచినది.

బ్రిటన్ ఇంత శీఘ్రంగా అంతు రద్దు చేసినందుకు జపాన్ జాలరుల సంఘం హర్షం వెలిబుచ్చినది.

అంతు రద్దుచేసినంతే మాత్రంచేత ఆ ప్రాంతంలో బ్రిటన్ అణ్వస్త్ర పరీక్షా కార్యక్రమం అంతమైనట్లు భావించరాదని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి లండన్‌లో చెప్పారు.

బ్రిటిష్ సైన్యాలపై ఎమెన్ సైన్యాల కాల్పులు

ఏడెన్, మే 6: ఏడెన్ వలస ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న బ్రిటిషు సైనికదళాల పైన, ఏడెన్ రక్షకదళాల పైన ఈరోజున పరిహద్దుకు ఆవలినుంచి ఎమెన్ సైన్యాలు భారీ మరతుపాకులతో కాల్పులు జరిపినవి.

ఎమెన్ సరిహద్దులో ఉన్న కళాబా పట్టణంనుంచి ధాలా అమీర్ సంస్థానం వరకు ఉన్న రహదారులను తిరుగుబాటుదారులు వశపరచు కొనకుండా నిరోధించడానికి బ్రిటిషు సైన్యాలు గస్తీ తిరుగుతున్నవి. ఆ సంస్థానంలోనే తిరుగుబాటుదారులు ఇటీవల ఒకకోటను ముట్టడించడము, బ్రిటిష్ సైన్యాలు ఏప్రిల్ 30-వ తేదీని వారిని పారిద్రోలడము జరిగినది.

సానా ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న బ్రిటిషు సైనికదళాలపై ఈ వేళ పరిహద్దుకు ఆవలనున్న రెండు స్థావరాలనుంచి ఎమెన్ సైన్యాలు తుపాకీ కాల్పులు జరిపినవి.

బ్రిటిషు సైనికదళాలు, ఏడెన్ రక్షకదళాలు పరిహద్దు ఆతిక్రమించ లేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

తిరుగుబాటు దారులను అణచివేసే నిమిత్తం మరికొన్ని వారాలపాటు గస్తీ దర్యలు జరుపుతారని తెలుస్తున్నది.

ఎమెన్ సైన్యాలు తుపాకీ కాల్పులు జరిపిన తరువాతి బ్రిటిషు యుద్ధ విమానాలు కళాబాకు సమీపముగా వున్న ఎమెన్ సైనిక స్థావరాలపై బాంబులు జరిపినవి.

స్వేచ్ఛా వాణిజ్యం: బ్రిటిష్ హైకమిషనర్ సూచన

వాషింగ్టన్, మే 6: అమెరికా ఆత్మరక్షణకొరకు సైనికబలం సమకూర్చుకొని, ప్రపంచంలో అంతటా ఉన్న మిత్రదేశాలతో స్వేచ్ఛా వాణిజ్య సంబంధాలు పెంపొందించుకొన్నట్లయితే కమ్యూనిజమేకాక ప్రమాదం తప్పినట్లేనని అన్నట్లు శ్రీ బి. కె. హెచ్ హోవర్ ఈ వేళ చెప్పారు.

దేశంలో బంగారం, వెండి నిల్వలు

రిజర్వుబ్యాంకు అంచనా

బొంబాయి, మే 6: భారతదేశంలో వ్యక్తులు దగ్గర రు. 5110 కోట్ల విలువగల బంగారంగాని వెండిగాని వుండవచ్చని రిజర్వుబ్యాంకు ప్రకటనద్వారా తెలుస్తోంది.

1948-49 నుండి దేశంలో తయారైన బంగారం, దొంగతనంగా చేరవేసిన బంగారం కలుపుకొని వ్యక్తుల చేతుల్లో 10½ కోట్ల ఔన్సుల (ఔన్సు అంటే దాదాపు 2-2/3 తులాలు) బంగారం, దేశంలో తయారైన వెండి, దిగుమతిఅయిన వెండి కలుపుకొని 423½ కోట్ల ఔన్సుల వెండి వుండవచ్చునని పరిశీలనలో తేలింది.

ప్రస్తుతపు ధరలనుబట్టి బంగారం విలువ రు. 3085 కోట్లు, వెండివిలువ రు. 2075 కోట్లు వుంటుంది.

దేశంలో ప్రస్తుతం వెండి, బంగారం ఎంత నిల్వవుంది ఖచ్చితంగా ఇవ్వవలయినా ఉజాయింపుగా పరిశీలనానివేదికలో తెలియజేశారు.

దేశవిభజన జరిగేనాటికి 18 కోట్ల ఔన్సుల బంగారం వుండివుండవచ్చునని అంచనా. జనాభాను బట్టే మూసే ఇందులో బర్మా, పాకిస్తానులబాటా 8 కోట ఔన్సులవరకు వుంటుంది. మిగిలినదానిలో 70 లక్షల ఔన్సులు రిజర్వుబ్యాంకు నిధిగా వుండివచ్చును. పోతే వ్యక్తులదగ్గర 1947-48 ఆఖరుకు మొదలు 9 కోట 80 లక్షల ఔన్సుల బంగారం వుండాలి. అప్పటినుండి దీనికి దేశంలో తయారైనబంగారాన్ని, దొంగచాటుగా చేరవేసిన పరుకును కలుపుకుంటే 10½ కోట ఔన్సులు వుండవచ్చునని పరిశీలకులు తెలియజేశారు.

ఈ పరిశీలనలో ఇంకా 1947-48 ఆఖరుకు 540 కోట్ల ఔన్సుల వెండి నిల్వ వుండవచ్చునని తేలింది. జనాభాను బట్టి బర్మా, పాకిస్తాన్ బాటా క్రింద 120 కోట్ల ఔన్సులు తీసివేస్తే భారతదేశంలో 420 కోట్ల ఔన్సుల వెండి వుంది. 1948-49 నుండి దేశంలో తయారైన వెండిని దిగుమతి అయిన వెండిని కలుపుకుంటే మొత్తం వెండి నిల్వల 423½ కోట్ల ఔన్సులు వుంటాయి.

ప్రభుత్వం ఆధీనంలో వున్నదికాలాతీతమైనదిగా వున్నందున దాదాపు అంతా వ్యక్తుల చేతుల్లో వున్నట్లు భావించవచ్చునికూడా రిజర్వుబ్యాంకు ప్రకటించిన పరిశీలనా నివేదికలో వుంది.

వాషింగ్టన్‌లో 680 ఏళ్ల నాటి బుద్ధ విగ్రహం

వాషింగ్టన్, మే 6: శాయ్‌లాండ్ నుంచి గత సంవత్సరం, మేరీ వాషింగ్టన్ కళాశాల వేదాంతాచార్యులు కర్ ఎల్. లెయ్‌బేర్ 680 ఏళ్లనాటి బుద్ధ విగ్రహాన్ని తెచ్చి ఇక్కడ ప్రతిష్ఠించారు.

ఈ బుద్ధవిగ్రహంచుట్టూ జ్యోతులు, దివ్వెలు ఉన్నాయి. బర్మా రాయబారి ఉ. విన్ కూడా హాజరుకాలేదు. స్వర్ణకిరణ సదస్సు ప్రసంగిస్తూ ఇట్లా ఇన్నారు: "బుద్ధుని పేరుతో ఎన్నడూ రక్తం ప్రవహించలేదు. శాంతిపాఠాలు మానవుని అంతిమ పెంచినవి. ఓర్పును ప్రబోధించినవి. జాతి లింగభేదాలను అవి పాటించలేదు."

జాతీయ సైనిక విద్యార్థి దళం

ప్రమాణాలు పెంచాలని కృష్ణ మీనన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 6: జాతీయ సైనిక విద్యార్థిదళం ఉన్నత ప్రమాణాలను పెంపొందించడానికి, ఈ దళాన్ని విస్తృతి పరచడానికి కృషి జరగాలని భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడు జాతీయ సైనిక విద్యార్థి దళం రాష్ట్ర ప్రతినిధుల అమమ సమావేశంలో మాట్లాడుతూ విజ్ఞప్తిచేశారు.

ఈ యువజనోద్యమం సర్వతోముఖాభివృద్ధిని సాధించాలనీ, యిది ఎక్కువగా ప్రజాతోడ్పాటు మీద ఆధారపడి వున్నదనీ, భారతదేశానికి యిట్టిదళం అత్యవసరమనీ రక్షణమంత్రి చెప్పారు.

జాతీయ సైనిక విద్యార్థి దళంవల్ల ప్రజల ఆసక్తిని పెంపొందించడానికి రాష్ట్ర ప్రతినిధులు తీవ్రంగా కృషి చేయాలన్నారు.

ఈ సమావేశానికి రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు. అన్నిరాష్ట్రాలలోను ఈ దళాన్ని విస్తృతం చేయాలనీ, కాంట్రాక్టులో 1957 మే నెలలో నెలకొల్పిన శిక్షణకేంద్ర విజయవంతంగా పనిచేస్తున్నదనీ, బాలికల శిక్షణభాగం కూడ త్వరలోనే ఏర్పాటు కావాలనీ శ్రీ పుల్లారెడ్డి అన్నారు.

తమ ప్రసంగంలో శ్రీ పుల్లారెడ్డి యింకా యిలా అన్నారు: గైడరు విమానాల శిక్షణ మొట్టమొదట కాన్పూరులో ప్రవేశపెట్టి యిప్పుడు ఢిల్లీ, నాగపూర్, పూనా, జైపూరు, బెంగుళూరులలోని వైమానిక దళ కేంద్రాలకు విస్తరింపజేశారు. దీనిని క్రమంగా యితర రాష్ట్రాలకు కూడా విస్తరింప చేస్తాం.

ఢిల్లీలోని సీనియర్ దళానికి చెందిన సైనిక విద్యార్థులకు గైడరు విమాన శిక్షణ ఇస్తున్నారు. జాతీయ సైనిక విద్యార్థిదళం కేంద్రం సలహాసంఘం 1957 డిసెంబరులో జరిగిన సమావేశంలో సిఫారసుచేసిన రక్షణ పోకళ్లాలు యితరరాష్ట్రాలలోని సైనిక విద్యార్థిని దళాలకు విస్తరింపజేస్తారు. హిమాలయాశిక్షణాసంస్థలో జాతీయ సైనిక విద్యార్థులకు పర్వతారోహణ శిక్షణ తీరగురులలో ప్రవేశపెట్టాలని కేంద్ర సలహా సంఘం సిఫారసు చేసింది. ప్రస్తుతం సాలీనా ఆరుస్థానాలను జాతీయ సైనిక విద్యార్థులకు ప్రత్యేకించారు. అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా వున్నందున ప్రతి కోర్సుకు ఆరుస్థానాలకు జాతీయ సైనిక విద్యార్థులకు ఇస్తారు."

భారతదేశంలోని జాతీయ సైనిక విద్యార్థుల సంఖ్య 1958 మార్చి 31 వ తేదీనాటికి (విద్యారీసులతో సహా) 1,60,418. రెండుసంవత్సరాల క్రితం బారిసంఖ్య 1,20,970. అంటే ఈ రెండు సంవత్సరాలలోను బారిసంఖ్య 89,448 ఎక్కువ అయింది. సహాయ సైనిక విద్యార్థిదళం సభ్యుల సంఖ్య 1956-57 లో 6,71,104.

ఈ సమావేశానికి ఆంధ్ర, అస్సాం, బీహారు, బొంబాయి, ఢిల్లీల, జమ్మూ కాశ్మీరు, మైసూరు, ఒరిస్సా, పంజాబు రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, త్రిపురా, పశ్చిమబెంగాలు రాష్ట్రాల ప్రతినిధులు వచ్చారు. ప్రణాళికా రచనాసంఘం విద్యాశాఖల ప్రతినిధులుకూడా హాజరైనారు. జాతీయ సైనిక విద్యార్థిదళం సైనికశాఖ బ్రిగేడియర్ అమ్రిక్ సింగు ఈ సమావేశానికి కార్యదర్శి.

పంచదార ఎగుమతుల అభివృద్ధి

ప్రత్యేక శాసనం అవసరం అని వెల్లడి

న్యూఢిల్లీ, మే 5: దేశంనుండి పంచదార ఎగుమతుల అభివృద్ధినిగూర్చి ఆలోచనలో వుందనీ, బహుశా ఇందుకుప్రత్యేకంగా ఒక శాసనం అవసరం కావచ్చనీ ఇవ్వాళ లోక్‌సభలో వ్యవసాయ ఉపమంత్రి శ్రీ రాంసుభాగ్ సింగ్ తెలిపారు.

"నిరుటి కాలానికు పందదార 4.59 లక్షల టన్నులు నిల్వ వుంది. అందులవలన ఎగుమతి చేయటం అత్యవసరం. పందదారకు ప్రపందధర టన్ను 85 పౌనులయితే దేశంలో ధర 51-13-0 పౌనులుంది. ఎగుమతిచేసి ఈ నష్టాన్ని ఎవరు భరిస్తారు" అని శ్రీ మహావీరత్యాగి అడిగారు.

ప్రభుత్వం పందదార మిల్లుల అభిప్రాయం తెలుసుకొని అందులో ప్రస్తుతము రెండు మూడవలు ఆలోచనలో వున్నాయనీ శ్రీ థాదుస్ చెప్పారు.

అందులో పందదార మిలులన్నీ సభ్యులుగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయటం అనేది ఒకటనీ, కార్పొరేషన్ పందదారను కొనుగుమతి చేసి నష్టాన్ని ఫాక్టరీలనుండి రాబలగలదనీ చెప్పారు.

ప్రతి ఫాక్టరీకి ఎగుమతి కోటా నిర్ణయించి, నిర్ణయించిన మొత్తాన్ని ఎగుమతి చేయని యెడల అపరాధము విధించి వసూలుచేయాలనేది రెండవ సూచన.

ప్రభుత్వ వాణిజ్యసంస్థను ఇందుకు వినియోగించాలనుకున్నాంగాని దానికి పని ఎక్కువగా వున్నందున ఆ ఆలోచనను విరమించుకున్నట్లు ఉపమంత్రి చెప్పారు.

పందదార మిలులచేత ఈ విషయంలో సుంకోలసుంపితి లేక ఇతర ప్రకటనల వలహాతీసుకోదలచారా అని శ్రీ యస్. జి. రంగా ప్రశ్నించారు.

సుంకోలసుంపితితో సంప్రతించి ఆలోచనలనవీ అవలు వారికి ఈ వ్యవహారంతో సంబంధంలేదని ఆహారమంత్రి శ్రీ జైన్ అన్నారు.

ఒరిస్సా ప్రభుత్వ భవితవ్యం

ఢిల్లీలో సంప్రదింపులు

భువనేశ్వర్, మే 7: రాష్ట్రమంత్రివర్గం అధికారంలో ఉండాలా, రాజీనామా చేయాలా అనే విషయంపై కేంద్ర పార్లమెంటరీ బోర్డుతో సంప్రదించేందుకు పారిశ్రామిక శాఖా మంత్రి శ్రీ దీనబంధు సాహూను, శాసన సభ్యుడు శ్రీ రాజకృష్ణ బోస్‌ను డిల్లీ పంపాలని ఒరిస్సా శాసనసభా కాంగ్రెస్ పార్టీ నిశ్చయించింది. పిరిరుపురా రెపు నియోజకంలో ఢిల్లీ చెడుతున్నారు.

నిన్నటి ఓటింగులో ప్రభుత్వానికి రెండే రెండు ఓట్లు బలం ఉండడం వల్ల రాజీనామా ఇచ్చి ఎన్నికలకు సిద్ధం కావడమా అనే విషయాన్ని పార్టీ చర్చించింది. ఎన్నికలను ఎదుర్కొనేందుకు వీరు సంసిద్ధతను తెలియపరిచారు. కాని శాసనసభలో బలం ఉండగా రాజీనామా ఇచ్చి, ఎన్నికలకు నిలబడడం అవసరమని వీరు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఉపసభాపతిని తొలగించాలని తీర్మానం

రాష్ట్ర శాసనసభ ఉప సభాపతిని రాజ్యాంగం 170 వ నిబంధన ప్రకారం తొలగించాలని శాసనసభలో శ్రీ పురుషోత్తం పండా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. దీనిపై ఉభయపక్షాల వాదన రేపు జరుగుతుందని సభాపతి ప్రకటించారు.

శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మోహన్‌దాస్ ప్రశ్నకు సమాధానం ఇస్తూ కటక్‌లో దక్షిణాదివారి క్లబ్బు మాత్రమే ఉందికాని సంఘం లేదని, ఇదిగత 16 సంవత్సరాలుగా ఉందనీ ముఖ్యమంత్రి శ్రీ మహాబాబ్ వల్లడించారు. ఈ క్లబ్బులో అధికారులు, అనధికారులు కూడా సభ్యులుగా ఉన్నారనీ భారత సాంస్కృతికాభివృద్ధి దీని ఆశయమనీ కూడా ఆయన తెలిపారు. ఇలాంటి సంస్థలలో చేరందుకు ప్రభుత్వోద్యోగులకు అనుమతి పొందనవసరం లేదన్నారు.

ఇండొనేషియాలో విదేశాల జోక్యం

నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 6: ఇండొనేషియా ఆంతరంగిక సంఘర్షణలో విదేశాల జోక్యం కూడదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అన్నారు. ఈ జోక్యం వల్ల సమస్యలు మరింతక్లిష్టం కాగలవని ఆయన హెచ్చరించారు. భారతదేశ సానుభూతి ఇండొనేషియా ప్రజలవైపే అని శ్రీ నెహ్రూ ప్రకటించారు. ఇతరులజోక్యం లేకుండా ఇండొనేషియా ప్రజలు తమసమస్యలను తాము పరిష్కరించుకొనే అవకాశం కలుగచేయాలన్నారు.

భారత పారిశ్రామిక యజమానుల రజతోత్సవసభలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ ఇండొనేషియాను ప్రస్తావించి ఆదేశ వ్యవహారాలలో ఇతర దేశస్థులు జోక్యంచేసి కొంటున్నట్లు పత్రికలలో వార్తలువస్తున్నాయనీ, ఈ జోక్యం ఎంతమాత్రం తగదనీఅన్నారు.

పాకిస్తాన్‌ను ప్రస్తావించి, శాంతికంగానూ, చారిత్రికంగానూ, సాంస్కృతికంగానూ భారత, పాకిస్తాన్ దేశాలు పరస్పర సహకారంతో వ్యవహరించవలసి ఉందన్నారు. పాకిస్తాన్‌లో పాలిటిక్స్, మతదేశం ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో ఎంతోముందంజ వేసిందన్నారు.

పశ్చిమ సుమత్రాలో ప్రభుత్వసేనల ముందంజ

జకర్తా, మే 6: పశ్చిమ సుమత్రాలో ఇండొనేషియా ప్రభుత్వ సైన్యాలు ముందంజ వేస్తున్నాయి. బుకిత్తింగి నుండి బటూసంగ్కారకు ఈ సైన్యాలు బయలుదేరాయి. పశ్చిమ సుమత్రాలో ఇకతిరుగుబాటుదార్లు ఆధీనంలో ఉన్న నగరం ఇది ఒక్కటే.

ఉత్తర సుమత్రాలో ఇబుమాజావా అనే పట్టణంవద్ద తిరుగుబాటుదార్లకు, ప్రభుత్వసైన్యాలకు ఘర్షణ జరిగింది. ఈపోరాటంలో తిరుగుబాటుదార్లు 120 మంది చనిపోయారని జకర్తా రేడియో ప్రకటించింది.

ఓడిపోయిన తిరుగుబాటుదార్లు ప్రభుత్వ సైన్యాలనుంచి తప్పించుకుపోతున్నారని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

సుమత్రాలో తీసుకోవలసిన చర్యలు పూర్తికాగానే, ఉత్తరసెలెబెస్ తిరుగుబాటుదార్లపైకి సైనికులబలాలను కేంద్రీకరించదలచినట్లు ఇండొనేషియా ప్రధాని డాక్టర్ జువాండా తెలిపారు.

తిరుగుబాటు దార్లకు అమెరికన్ సాహసికులుచేస్తున్న సహాయం కల్లకలుగుతున్న ప్రమాదాలను జకర్తాలోని అమెరికా రాయబారి శ్రీ జోన్స్‌కు తెలియపరచినకూడా ఆయన అన్నారు.

జకర్తాలో డజనులకొలది ప్రజలను అరెస్టుచేశారనీ, వీరిలో విద్రోహచర్యలు తలపెట్టినట్లు అనుమానంఉన్న వ్యక్తులుకూడా ఉన్నారనీ, వీరిలో చాలామంది జాతీయుడైనవారు కాందిన వారనీ ఇండొనేషియా సైనికశాఖ ప్రతినిధి తెలిపారు.

దానసుంకం బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 6: వ్యాపార సంస్థలకు (పబ్లిక్ కంపెనీలకు) దానాల బిల్లులోని మినహాయింపులు వర్తించరాదని నేడు లోక్‌సభ నిశ్చయంచేసింది. ఈ ఒక్కమార్పు తప్ప, తక్కిన బిల్లును అంతా, పరిశీలన సంఘం చెప్పిన విధంగా ఆమోదించింది.

ఈ బిల్లును లోక్‌సభ ఆమోదించింది గనుక, ఇకనుంచీ వారో, వీరో, చేసే దానాలమీద వాటి రకాన్నిబట్టి 100 కి 4 రూపాయలు మొదలు 40 రూపాయలుదాకా పన్ను పడుతూ వుంటుంది. ఈ పన్నువల్ల పాలుకు దాదాపు 2 కోట్ల రూపాయలు ఆదాయం రాకపోవచ్చునని, బిల్లునుగూర్చి జరిగిన చర్చల్లో మాట్లాడుతూ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రకటించారు.

బిల్లులో ఉదహరింపబడివున్న మినహాయింపు చాలా ఎక్కువగా వున్నాయని, ప్రతిపక్షాలు వాదించారు. కాంగ్రెస్ సభ్యులోనూడా అధికులు ఆ అభివాదాన్ని బలపరిచారు గాని, తీరా ఓటింగు వచ్చేసరికి, ప్రతిపక్షాల వారి సవరణలు 51-12 ఓట్లతో త్రోసివేశారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి. సి. ఎన్. మీనన్ మాట్లాడుతూ, ఈ బిల్లులో పరిశీలనసంఘం చేసిన మార్పులవల్ల పన్ను ఎగవేయ్యడానికి అవకాశాలు అధికమైపోతున్నాయని, ఆర్థికమంత్రి, ఆయనపార్టీ మనుష్యులు, ఈ బిల్లును పరిశీలన సంఘంలో నానాపాడు చేశారని అన్నారు.

చర్చకు సమాధానం ఇస్తున్న సందర్భంలో ఆర్థికమంత్రి శ్రీ దేశాయ్ శ్రీ మీనన్ ఆరోపణను ఖండించారు. "బిల్లును తెచ్చినవాళ్లే, దాన్ని నాశనం చెయ్యడానికి ఎట్లా పూనుకుంటారో నాకు తెలియకుండా వుంది" అన్నారు.

పరిశీలనసంఘం మార్పులలో సహా, ఆర

జలపుట్ డామ్ ఎత్తు ఇంకా పది అడుగులు పెంచే కృషి

కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంస్థకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తి

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 6: ధారాళంగా నీళ్ళు సప్లయి కావడానికి వీలుగా జలపుట్ డామ్ ఎత్తును ఇంకా పది అడుగులు పెంచే ప్రతిపాదనకు ఒరిస్సా ప్రభుత్వం ఒప్పుకునేట్టు చేయవలసినదిగా కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

ఇంకా ఎక్కువ ఒంద్రును చేలకు సప్లయి చేసి, జలపుట్ రిజర్వాయరు కనీసం ఒక శతాబ్దంపాటైనా మనడానికి వీలుగా జలపుట్ డామ్ ఎత్తును ఇంకా పదిఅడుగులు పెంచవలసినదిగా 1956 లో మచ్‌ఖండ్ జలవిద్యుచ్ఛక్తి పథకాన్ని చూచినప్పుడు కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంస్థలో సమావాలూ, పరిశోధనవిభాగం సభ్యుడు సూచించారు. దేశంలోని సాంకేతిక సంస్థలలో కలా ఎక్కువ అధికారులుగల సంస్థ నుంచి అనూచనగా వచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దీనూచనను ఆమోదించింది. జలపుట్ డామ్ ఎత్తును ఇంకా పది పది హేను అడుగులు పెంచవచ్చని కేంద్ర జలవిద్యుచ్ఛక్తిసంస్థ సభ్యుడు అభిప్రాయపడ్డారు. ఈ సమస్యను కిందటి సమావేశములో చర్చించారు. కానీ, ఇటీవల జరిగిన సమావేశంలో జలపుట్ డామ్ ఎత్తును రెండుఅడుగులు పెంచేందుకే ఒరిస్సాప్రభుత్వం అంగీకరించింది.

మచ్‌ఖండ్ పథకం ఆరవ జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి యంత్రాన్ని నెలకొల్పే అంచనాలను మచ్‌ఖండ్ ప్రాజెక్టు ఉమ్మడి నిర్వహణముండలి లోగడఆమోదించింది. ఆతరువాత ఆ అంచనాలను సాంకేతిక పరిశీలనకూ, ప్రణాళికల నిర్ణాయక సంఘం సలహామండలికి నివేదించు నిమిత్తం పంపించగా మూతికి తాళంవున్నరకడీ పదిలిని ఆవలంబించవలసినదిగానూ, ఆంధ్ర ప్రాంతానికి విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే ఏర్పాట్లఖర్చును తగ్గించవలసినదిగానూ ఆ రాష్ట్ర ప్రభుత్వానికి వారు సలహాఇచ్చారు.

తదనుగుణంగా అంచనాలను సవరించే సందర్భంలో జలపుట్ రిజర్వాయరు ఎత్తును పదిఅడుగులు పెంచవలసినదిగా కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంస్థచేసిన సూచనను ఆమోదించి, సవరించిన అంచనాలలో చేర్చారు. మొదటి అంచనాలలో అవకాశమిచ్చిన వాటికంటే ఎక్కువ పరికరాలు అవసరమని తెలిసివచ్చినందున సవరించిన అంచనాలలో ప్రత్యేక పరికరాలకూ అవకాశమిచ్చారు.

ఈ ప్రాజెక్టులో ఉమ్మడిగా నిర్మించేవాటికి రు. 17,998 వేలు అవుతుందని మొదట అనుకోగా మొత్తం రు. 20,993 వేలు అయిందని ఇప్పుడు అంచనా వేశారు. ఇందులో ఒరిస్సా ప్రభుత్వం వాటా రు. 6,298 వేలు.

భూసంస్కరణల స్వరూపం

బస్సుసౌందుపట్టి జరిగిన సభకు శ్రీ పందా నారాయణప్ప అధ్యక్షత వహించారు. శ్రీ ప్రగడకోటయ్య మాట్లాడుతూ రాబోవు భూసంస్కరణలు విప్లవాత్మకమైనవి కాగలవని మాగాణి 50 ఎకరాలు, మెట్టు 200 ఎకరాలు ఒక కుటుంబం స్వాధీనంలో ఉండవచ్చనీ, చెప్పారు. అన్నిరకాల ఆదాయాలకు పరిమితి విధించినప్పుడే నిజమైన పాడిలిస్తు వ్యవస్థ ఏర్పడిగలదన్నారు. గ్రాము, కుటీర, పరిశ్రమలకు పోటీలేని విధంగా భారీపరిశ్రమలు నెలకొల్పాలని అప్పుడే చేతివృత్తి వంటి వాటికి రక్షణ కలుగుతుందని తెలిపారు. శ్రీ కోళ్ల వసంతరాజు, శ్రీ ఇనుమర్తి వీరభద్రరావు, ప్రసంగించారు. శ్రీ పంజా నారాయణప్ప వందనమర్పించారు.

నూలుమిల్లు వాటా సొమ్ము వాపసు

వీరభద్రరావు సూచన

ఉరవకొండ, మే 4: గుంతకలు సహకార నూలుమిల్లులో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు గనుక వాటాలు తీసుకుంటే సహకార సంఘాలు పెట్టిన పెట్టుబడి అవసరమయితే తిరిగి ఇచ్చివేస్తారని శ్రీ ఇనుమర్తి వీరభద్రరావు నిన్న ఉరవకొండలో గ్రామచేతి సహకార సంఘం సమర్పించిన విజ్ఞప్తికి సమాధానంగా చెప్పారు. ప్రభుత్వాలు తీసుకొని పక్షంలో రాష్ట్ర సంఘానికి దిక్కుతోచక ఋణమైనా ప్రభుత్వం సమకూర్చాలని సూచించారు. దేశంలోని సాంకేతిక సంస్థలలో కలా ఎక్కువ అధికారులుగల సంస్థనుంచి వచ్చిన సూచనను ఆమోదించి, జలపుట్ డామ్ ఎత్తును ఇంకా పది పదిహేను అడుగులు పెంచవచ్చని కేంద్ర జలవిద్యుచ్ఛక్తిసంస్థ సభ్యుడు అభిప్రాయపడ్డారు. ఈ సమస్యను కిందటి సమావేశములో చర్చించారు. కానీ, ఇటీవల జరిగిన సమావేశంలో జలపుట్ డామ్ ఎత్తును రెండుఅడుగులు పెంచేందుకే ఒరిస్సాప్రభుత్వం అంగీకరించింది.

మచ్‌ఖండ్ పథకం ఆరవ జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి యంత్రాన్ని నెలకొల్పే అంచనాలను మచ్‌ఖండ్ ప్రాజెక్టు ఉమ్మడి నిర్వహణముండలి లోగడఆమోదించింది. ఆతరువాత ఆ అంచనాలను సాంకేతిక పరిశీలనకూ, ప్రణాళికల నిర్ణాయక సంఘం సలహామండలికి నివేదించు నిమిత్తం పంపించగా మూతికి తాళంవున్నరకడీ పదిలిని అవలంబించవలసినదిగానూ, ఆంధ్ర ప్రాంతానికి విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే ఏర్పాట్లఖర్చును తగ్గించవలసినదిగానూ ఆ రాష్ట్ర ప్రభుత్వానికి వారు సలహాఇచ్చారు.

ప్రజలు పూనుకుంటేనే మద్య నిషేధం

గవర్నరు సలహా

కోటవురట్ల, మే 2: ప్రజలు స్వయంగా పూనుకుంటేనే మద్యనిషేధ కార్యక్రమం అమలు జరుగుతుందనీ, పంచాయతీల అధ్యక్షులు విలయినంతవరకు ప్రజల సమస్య లేమిటో తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నించాలనీ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నిన్న ఇక్కడ గ్రామీణుల సమావేశంలో హితవు చెప్పారు.

శ్రీ సచార్, శ్రీమతి సచార్‌తో కలిసి ఇక్కడకు వచ్చి సమాజాభివృద్ధి కేంద్ర కార్యక్రమాలను తిలకించారు. శాసనసభ్యుడు శ్రీ సాగి సూర్యనారాయణరాజు, అభివృద్ధిశాఖ ఉద్యోగులు ఆయనకు స్వాగతం చెప్పారు.

గవర్నరు ఈ గ్రామంలో గడిపిన గంటన్నరకాలంలోను ఎక్కువసేపు గ్రామీణులతో కలసి వారి సమస్యలను గూర్చి చర్చించారు. వ్యవసాయ అవసరాలకు నీరు, విద్యుచ్ఛక్తి లభింపజేయవలసిందని గ్రామీణులు ఆయనను అర్థించారు. శ్రీ సచార్ తమ సమాధానంలో ప్రజల అవసరాలను అంచలవారీగా తీర్చటానికి ప్రభుత్వం కృషిచేస్తాందనీ, ఈ కృషికి ప్రజల సహకారంకూడా అవసరమని చెప్పారు. చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి సహాయం చేసినట్లయితే వెంటనే మంచి ఫలితాలను పొందవచ్చునని ఆయన గ్రామీణులకు సలహా చెప్పారు. ప్రదర్శనకోసం గ్రామంలో క్రొత్తగా కట్టిన ఆదర్శ గృహాన్ని, ఆటవస్తువుల తయారీ కేంద్రాన్ని, మహిళా సమితి భవనాన్ని శ్రీమతి సచార్ సందర్శించారు. మహిళలు పిల్లల చదువు విషయంలో శ్రద్ధచూపాలనీ, మగవారితో కలిసి మెలసి తిరగాలనీ, కట్నాల దురాచారాన్ని ప్రతిఘటించాలనీ ఆమె విజ్ఞప్తి చేశారు. పశువుల సంరక్షణకు అభివృద్ధికేంద్ర ఉద్యోగులు నిర్వహిస్తున్న కార్యక్రమాలను శ్రీ సచార్ పరిశీలించారు.

ఏప్రిల్ 30 వ తేదీన గవర్నరు పెందుర్తి సమాజాభివృద్ధి కేంద్రాన్ని తనిఖీ చేశారు. 100 హరిజన కుటుంబాలవారితోపాటు ఆ గ్రామంలో నిర్మించినవాడకు రాగానే, ఆయనకు జిల్లా ప్రణాళికాశాఖాధికారి, అభివృద్ధి కేంద్రం అధికారి, హరిజన వాయకులు స్వాగతం చెప్పారు. శ్రీ సచార్, జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. కె. కౌశల్‌తో కలసి ఆ వాడలోని ఇండ్లను తనిఖీ చేశారు. తిరుపరి ఆయన విధివాటకరంగస్థలాన్నీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామీణులను కలుసుకుని వారి సమస్యలనుగూర్చి చర్చించారు. అభివృద్ధిశాఖోద్యోగుల సుదీర్ఘంగా మాట్లాడుతూ, ప్రజల ఆర్థిక పరిస్థితులను అభివృద్ధి పరచేందుకు కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

ఖమరియాలో ఆయుధనిర్మాణాగారం

178 లక్షల రూపాయల నష్టం

న్యూఢిల్లీ, మే 6: మధ్యప్రదేశ్‌లో ఖమరియాలో ఉన్న ఆయుధ నిర్మాణాగారం వ్యవహారాలపట్ల కొందరు సభ్యులు ఈ వేళ లోక్‌సభలో ఆందోళన వెలిబుచ్చారు.

ఆ కర్మాగారంలో తయారుచేసినవి సరిగా నిలవచేయకపోవడం వల్లను, లెక్కలు తప్పుగా తయారుచేయడం వల్లను దాదాపు 1,78,00,000 రూపాయలు వమంవచ్చినదని రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్తి రఘురామయ్య వెల్లడి చేశారు.

ఈ వ్యవహారంగురించి విచారణజరిపిన సంఘం వారి నివేదిక, ఆయుధ నిర్మాణాగారాల శాఖడైరెక్టర్ జనరల్ నివేదిక మార్చి నెల ఆఖరిని రక్షణ శాఖకు చేరినదని శ్రీ రఘురామయ్య చెప్పారు. ఆ కర్మాగారంలో దొంగతనాలుగురిసిని నడుంగురించి వచ్చిన ఫిర్యాదులు విషయంలో ప్రత్యేక పోలీసు సంస్థ దర్యాప్తుచేస్తున్నది. ప్రత్యేక పోలీసుసంస్థ నివేదిక చేరేవర్యంతం ఈ 1 విషయమై రక్షణశాఖ ఏలాంటి చర్యకాని జరపలేదని శ్రీ రఘురామయ్య చెప్పారు. ఈలోగా కర్మాగారం అధికారులు, డైరెక్టర్ జనరల్ కూడా అక్కడినిరిస్తితి చక్కబరచడానికి కొన్ని చర్యలు జరిపారని ఆయన అన్నారు.

లఘు పరిశ్రమల అభివృద్ధి

మంత్రులచే పరిశీలన

న్యూఢిల్లీ, మే 6: దేశంలో లఘు పరిశ్రమల అభివృద్ధిని తీవ్రం చేయటానికి అవసరమైన చర్యలగూర్చి లఘుపరిశ్రమల మండలి 8 వ తేదీన ముప్పోరీలో సమావేశమై పరిశీలించనున్నారు.

కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయిషా అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో వివిధరాష్ట్రాల పరిశ్రమల మంత్రులు పాల్గొంటారు.

ఈ సమావేశం చర్చనీయాంశాలలో పారిశ్రామిక విస్తరణ కేంద్రాలు, ముడి పదార్థాల సరఫరా, విక్రయసౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వాలు లఘు పరిశ్రమల అభివృద్ధికి నిర్వహిస్తున్న పథకాల అభివృద్ధి, పరిశ్రమలకు పరపతి సౌకర్యాలు గూర్చి వుంది.

ఇంకా ఈ సమావేశంలో రాష్ట్రాలలోని వెనుకబడిన ప్రాంతాలు, అభివృద్ధి కావలసిన ప్రాంతాలలో లఘు పరిశ్రమల ఏర్పాటు పట్ల తీసుకోవలసిన చర్యలుగూర్చి కూడా చర్చకువస్తుంది.

అధినేతల సమావేశం

విదేశాల రాయబారులతో గ్రోమికో చర్చలు

మాస్కో, మే 6: సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో ఈ వేళ చాలామంది విదేశాల ప్రతినిధులను కలుసుకొని వారితో అధినేతల సమావేశానికి సంబంధించిన విషయాలు కొన్ని చర్చించారని సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించినది.

ఈ సందర్భంలో ఆల్బేనియా, బల్గేరియా, హంగేరీ, యిమన్ నాం, తూర్పు జర్మనీ, ఉత్తర కొరియా, మంగోలియా రుమేనియా, స్వీడెన్ దేశాల రాయబారులు, నెపాల్ పీపుల్స్ రిపబ్లిక్, యుగోస్లావియా, భారతదేశాల 'ఛార్జెస్ డి అఫైర్స్' శ్రీ గ్రోమికోను కలుసుకొన్నారు.

అమెరికా రాయబారి శ్రీ లెవెలిన్ థామ్సన్ ఈ వేళ 'ఇక్కడినుంచి విరూపంలో' జోసెఫ్ హేగన్‌కు బయలుదేరి వెళ్ళారు. శ్రీ థామ్సన్ అధినేతల సమావేశం గురించి ఇంతవరకు శ్రీ గ్రోమికోతో జరిపిన చర్చలు గురించి అమెరికా విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డుల్లెస్‌కు నివేదిస్తారు.

మూడుపశ్చిమ అగ్ర రాజ్యాల సమాలోచనలు

జోసెఫ్ హేగన్, మే 6: ఉత్తర అట్లాంటిక్ సంధిసంస్థ మంత్రిమండలి సమావేశం సందర్భంలో ఇక్కడ ఉన్న మూడు పశ్చిమ రాజ్యాల విదేశాంగమంత్రులు నేటిరాత్రి సమావేశమై శ్రీ గ్రోమికో నిన్న పంపిన లేఖదృష్ట్యా అధినేతల సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లు గురించి సమాలోచనలు జరుపుతారు.

అట్లాంటిక్ మండలి చర్చలు

అధినేతల సమావేశం సఫలమయ్యేట్లు చేయడానికి తగినమార్గాలు అన్వేషించేనిమిత్తం ఉత్తర అట్లాంటిక్ సంధి సంస్థ15 సభ్యదేశాల విదేశాంగమంత్రులు ఈ వేళ తిరిగి రహస్య చర్చలు జరిపారు. వారు ఈ సందర్భంలో నిన్న రహస్య చర్చలు ప్రారంభించారు.

అధినేతల సమావేశంగురించే ప్రధానంగా చర్చలు జరిగినవని ఉదయం సమావేశానంతరం అట్లాంటిక్ సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ పాల్ హెన్రీస్పాక్ చెప్పారు. అంతర్జాతీయ పరిస్థితిగురించి కూడా చర్చ సాగినది.

సంస్థ ప్రతినిధి ఒకరు ఇలా చెప్పారు. "అధినేతల సమావేశానికి ఏర్పాట్లు చేయడంలో చాలా జాగ్రత్త వహించాలని మంత్రులు చెప్పారు. రష్యా ఉద్దేశ్యాలను స్పష్టంగా అర్థం చేసుకోవడం అవసరం. రష్యా దౌత్యరీతిలో సంభాషణలు జరపడానికి పశ్చిమ రాజ్యాలు సిద్ధంగాఉన్నవి."

కెనడా వైఖరి

"అధినేతల సమావేశానికి ప్రారంభించిన సన్నాహాలు కొనసాగించాలని, అవకాశం ఉన్నంతమేరకు మరింత వేగంగా కొనసాగించడానికి కృషి చేయా"లని కెనడా విదేశాంగమంత్రి శ్రీ సిడ్నీ స్మిత్ చెప్పారని కెనడా ప్రతినిధివర్గంవారు అన్నారు.

అధినేతలు ఒక్క పర్యాయం సమావేశం కావడంతో ఆ కార్యక్రమం అంతం కాకూడదని, వారు తరుచుగా సమావేశం అవుతూ వుండాలనికూడా శ్రీ స్మిత్ చెప్పారని తెలుస్తున్నది.

ఇచ్చే హక్కుతో రద్దుచేసే హక్కు

ఎగుమతిలైసెన్సు రద్దుపై సభాపతి నిర్ణయం

న్యూఢిల్లీ, మే 7: లైసెన్సు ఇచ్చే అధికారంవున్న ప్రభుత్వానికి రద్దుచేసే అధికారంకూడా వుంటుందని సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఇవ్వాళ లోక్‌సభలో నిర్ణయంచేశారు. ఘలానా లైసెన్సును ఎందుకు రద్దుచేశారని కాకుండా సభ్యులు స్థూలంగా ప్రభుత్వ విధానంగూర్చి అడుగవచ్చని చెప్పారు.

కోరులో కేసు జరుగుతూవుండగా అది తేలకుండానే ప్రభుత్వం కోరులను ఎగుమతిచేయటానికి ఒక వ్యాపార సంస్థకు ఇచ్చిన లైసెన్సును రద్దు చేయవచ్చునా అని శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ అడిగారు.

దానిమీద ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, వాణిజ్యమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కల్పించుకొని విచారణజరిపి నిబంధనలను అతిక్రమించినట్లు నమ్మకం చిక్కిన తరువాతనే, ప్రభుత్వం ఒక వ్యాపారసంస్థ విషయంలో చర్య తీసుకున్నారని చెప్పారు. ఒక విషయమై ప్రభుత్వానికి నమ్మకం కలిగినతరువాత క్రిమినల్ కేసు తేలేవరకు వేచివుండవలసిన అవసరం కనబడదని శ్రీ నెహ్రూ అన్నారు. అనుమతించిన వానికంటె అధికంగా కోరులను ఎగుమతి చేసినందున ఆ వ్యాపార సంస్థపైన చర్య తీసుకోవటం జరిగిందని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తెలియజేశారు.

అంతకుముందు వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కనుంగో కోరులు ఎగుమతిచేసుకున్న ఒప్పందాన్ని అమలు జరిపేందుకు చర్య తీసుకున్న వ్యాపార సంస్థకు అవకాశం ఇచ్చివున్నారని చెప్పారు.

ప్రాగా సంస్థ పనివారు

సమ్మె ఉద్దేశం విరమణ

హైదరాబాదు, మే 6: ఈనెల 12 నుంచీ సమ్మెచెయ్యాలనే సంకల్పాన్ని "ప్రాగా" సంస్థ కార్మిక సంఘం సర్వసభ్యసమావేశం విరమించుకొన్నది. మే 17 నుంచీ సమ్మెచేస్తామని ఈ కార్మికులు "ప్రాగా" సంస్థ పాలకవర్గానికి ఏప్రిల్ 25 న తెలియజేశారు. ఆతరువాతి పాలకవర్గం ప్రతినిధులూ, కార్మికశాఖ ఉద్యోగులూ, కార్మికుల ప్రతినిధులతోపాటుగా సమాలోచనలు జరిగినవి. వాటి పర్యవసానంగా సమ్మె సంకల్పాన్ని కార్మికులు ఇప్పుడు విరమించుకున్నారు.

త్రైపాక్షిక సమాలోచనలలో కార్మికశాఖ కమీషనరు సిఫార్సుచేసినట్లు నెలకు రు. 250 కు మించని వేతనాల ఉద్యోగులందరికీ తాత్కాలికంగా అదివంగా రు. 6 కరువుభిత్తిం ఇవ్వడానికి అధికారులు అంగీకరించారనీ, ఆసిఫార్సును 1958 జనవరి మొదటి తేదీ నుంచీ అమలుజరపవలసినదిగా పాలకవర్గానికి సిఫార్సుచెయ్యడానికి అంగీకరించారనీ ఒక ప్రకటనలో హైదరాబాదురాష్ట్ర మజీదూర్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. గిరి వివరించారు.

కరువు భిత్తాన్ని ఎక్కువ చెసి రాత్రిపూట పనిచేసే కార్మికులకు ఆదనంగా వేతనం, సెలవు సౌకర్యాల వంటివాటి విషయమై ప్రాగా సంస్థ నిర్వహణలతో ఒప్పందం కుదుర్చుకునేందుకు కార్మికులు జరిపిన సంప్రదింపులు విఫలమైన తరువాతనే సమ్మె చెయదలచినట్లు యజమానులకు కార్మికులు తెలియజేయడం జరిగింది. ఈ సంస్థలో 15 వందలమంది కార్మికులు పనిచేస్తున్నారు. కార్మిక సంఘం హైదరాబాదు రాష్ట్ర మజ్‌దూర్ సంఘం హాయత్త్వంలో ఉన్నది. కేశంలో ఖచ్చితమైన కోరికలకు వినియోగపడే పరికరాలూ, రైల్వే శాఖకు అవసరమయ్యే పరికరాలను తయారుచేసే రెండు ఫ్యాక్టరీలలో ప్రాగాసంస్థ ఒకటి. ఈ సంస్థ పెట్టుబడులలో అధికభాగం రాష్ట్రప్రభుత్వానిది. దీనికి కేంద్రప్రభుత్వం పెట్టుబడి పెట్టే విషయమై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలమధ్య ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నవి.

షేక్ అబ్దుల్లా అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

1958 జనవరి 1 వ తేదీలోపల విడుదల అయిన దగ్గరనుంచీ గూడా శ్రీ అబ్దుల్లా ఇజే ఖరీదులో వున్నారు. 1958 మార్చి 9 వ ఖంగాయుల్లాలోను, రైతులోను మాట్లాడుతూ, హిందూ ముస్లిం సఖ్యం కావాలని శ్రీ అబ్దుల్లా మాట్లాడాడు. భారతదేశం ఆక్రమణలో వున్న కాశ్మీర్‌లో మతకలహాలను రెచ్చగొట్టవద్దని భారతదేశం అధికారులను హెచ్చరించాడుతానేదో దౌర్జన్య చర్యలను రేకెత్తుతున్నట్లు బొంబాయిలో ఢిల్లీలో, బక్షీ చేసిన ప్రసంగాలను ఖండించారు. ఈ అన్ని సంగతులవల్ల షేక్ అబ్దుల్లాకు దౌర్జన్య పద్ధతులను అనుసరిస్తాడని తేలదని, సమితి అధ్యక్షుడు జనవాక్యం జరిగేట్లు చూచి, కాశ్మీర్ భవితవ్యాన్ని తేల్చాలనిమాత్రమే ఆయన ఆశిస్తూవచ్చారని తెలుస్తోంది.

ఇక ఇప్పుడు తేలుతున్న విషయం ఇది. ప్రపంచాన్ని మోసం చేయడానికి కీలుబొమ్మ బక్షీ ప్రభుత్వం షేక్ అబ్దుల్లాను ఇందుకు అరెస్టు చేశామని కొన్ని కారణాలు చెప్తున్నది. అవి నిజమైన కారణాలు కావు. నిజమైన కారణాలు ఇవి. (1) కాశ్మీర్ భవిష్యత్తును జనవాక్యం తేల్చాలన్న తన కోర్కెను షేక్ అబ్దుల్లా వదులుకోలేదు. (2) కాశ్మీర్ లో ఆయన పలుకుబడి ఎక్కువగా వుంది. అడిగాక ఆయన స్వయంనిర్ణయాధికారాన్ని గురించి ప్రజలకు నచ్చచెబుతున్నారు. ఇది అక్కడి అధికారులకు నచ్చలేదు. (3) కీలుబొమ్మబక్షీ ప్రభుత్వం దగుల నీతిని షేక్ అబ్దుల్లా ఖండించాడు. (4) షేక్ అబ్దుల్లా మామూలు న్యాయం కింద కీలుబొమ్మ ఒక్క ప్రభుత్వం విచారణకు నిల్చలేకపోయింది. (5) యాత్రికులు కాశ్మీర్ లో తాముచూచిన విషయాలను బయటపెడతారనిగూడా ప్రభుత్వం భయపడుతోంది.

భారతఆక్రమణలోవున్న కాశ్మీర్ లో ఎంత ఘోరమైనపరిపాలన సాగుతూవున్నా, ప్రజలుమాత్రం సంఘంగా పడివుండటం లేదు. ప్రభుత్వం జారీచేసిన నిషేధోత్తర్వులను ఉల్లంఘిస్తున్నారు. ఊరేగింపులు జరుపుతున్నారు. సభలు సాగిస్తున్నారు. కాశ్మీర్ లోయలో ఉద్రిక్తతలు పెరిగిపోతున్నాయి. బక్షీ ప్రభుత్వం తిరిగి పాశవికమైన దమనీతిని అనుసరిస్తోంది. షేక్ అబ్దుల్లాను తిరిగి నిర్బంధంలో పెటి "ఇంకా సైన్యాన్ని పంపించు, ఇంకా సైన్యాన్ని పంపించు" అని కీలుబొమ్మ ప్రధాని బక్షీ, శ్రీ నెహ్రూను ప్రాధేయపడుతున్నాడు.

ఈ పనులవల్ల పాకిస్తాన్‌లో తీవ్ర విపర్యాసాలు ఏర్పడే అవకాశం వుంది. భారతదేశం ఆక్రమించుకున్న కాశ్మీర్ లో శాంతి నెలకొనాలంటే వెంటనే షేక్ అబ్దుల్లాను బిడుదల చేసి, అన్ని హక్కులు ఆయనకు ఇవ్వాలి.

ఇప్పుడు షేక్ అబ్దుల్లాను అరెస్టు చేయడం 1948 జనవరి 17 భద్రతా మండలి తీర్మానాన్ని వ్యతిరేకించడమే అవుతోందని మా ప్రభుత్వం భావిస్తున్నది. అంటేగాక, పైన మేము పేర్కొన్న అన్ని సంగతులను దృష్టిలో పెట్టుకొని, 1958 మే 1 వ భారత ప్రతినిధి వ్రాసిన ఉత్తరాన్ని భద్రతామండలి పరిశీలించవలసి వుంటుందని గూడా మా ప్రభుత్వం విన్నవిస్తోంది.

నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సమ్మె

మదరాసు ప్రభుత్వ హెచ్చరిక

మదరాసు, మే 6: సమ్మెలో పాల్గొన్నవారిపై వెంటనే ఉద్యోగము నుండి తొలగించి తీవ్రమైన చర్య తీసుకోవలసి వస్తుందని మదరాసు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇవ్వాళ నాన్‌గెజెటెడ్ ఉద్యోగులను హెచ్చరించారు.

ప్రధాన కార్యదర్శి ఇల్లాగే ప్రత్యేకలేఖ ద్వారా పచివాలయ సంఘానికి కూడా హెచ్చరిక జారీచేశారు.

ఈ సందర్భంలో అవసరమైతే తీసుకునేందుకు ఉద్యోగార్హతగలవారి జాబితాలను పంపవలసిందిగా ఉద్యోగ నిర్ణయ కేంద్రాలను ప్రభుత్వం కోరినట్లు కూడా తెలుస్తోంది.

ఉద్యోగం తీసేస్తామనీ, కఠినచర్య తీసుకుంటామనీ ప్రభుత్వం ఎన్ని బెదిరింపులు బెదిరించినా మే 15 తేదిన ఒకరోజు లాంఛనంగా సమ్మె చేయాలనే ఉద్యోగులనిరయం మారినట్లు కనబడదు.

మదరాసు పచివాలయ సంఘం వేటి సాయంత్రం సమావేశమై ప్రధాన కార్యదర్శి జారీచేసిన తాజా హెచ్చరికను పరిశీలించి ప్రభుత్వం తమకోర్కెల నివారణకు నిర్దుష్టమైన ప్రతిపాదనలతో ముందుకువస్తే తప్ప సమ్మె నోటీసును ఉపసంహరించకూడదని నిశ్చయించారు.

కోఆపరేటివ్ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, మే 1: 1957 డిశంబరులో జరిగిన ఆంధ్ర సెంట్రల్ కోఆపరేటివ్ ఇన్‌సిట్యూట్ పరీక్షలలో ఈ దిగువ నంబర్లు అభ్యర్థులు కృతార్థులయ్యారు.

కోఆపరేషన్

మొదటి తరగతి: 132 మాత్రం.

రెండవ తరగతి: 4 13 19 21 22 27 టు 30 34 38 టు 42 44 45 48 టు 50 58 71 టు 73 75 76 86 90 92 97 98 102 104 107 108 112 టు 114 115 117 టు 119 125 127 131 136 139 144 145 152 154 155 157 164 169 170 171 178 175 184 190 193 201 208 209 212 214.

ఆడిటింగ్

మొదటితరగతి: ఎవ్వరూ లేరు.

రెండవతరగతి: 1 4 8 10 14 20 21 24 27 38 టు 36 38 41 42 48 49 50 54 టు 56 59 60 61 62 64 టు 66 69 78 74 77 78 82 83 88 89 91 95 101 105 107 108 109 112 114 116 121 140 147 150 151 154 155 158 161 163 168 171 200 205 208 209 214 టు 117.

బ్యాంకింగ్

మొదటితరగతి: ఎవ్వరూ లేరు.

రెండవతరగతి: 9 11 14 టు 17 28 29 38 39 42 48 49 56 టు 58 63 70 71 73 75 86 90 93 94 106 108 115 123 127 133 138 148 155 156 160 166 174 184 209 218 214 218.

బుక్‌కీపింగ్

మొదటితరగతి: 14 24 28 37.

రెండవతరగతి: 6 18 29 31 32 41 49 54 58 60 61 89 91 96 101 108 114 119 124 125 157 171 178 198 208 209 211.

సిరనపల్లిలో పిడుగుపాటు: మూడుపశువుల మరణం

అనకాపల్లి, మే 4: సిరనపల్లిలో నేడు పిడుగుపడి రెండుఎద్దులు, 1 గేదె దూడ చనిపోయినవి.

ప్రయాణీకులకు చల్లటి నీటిసప్లయి

మరో 48 స్టేషనులలో ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 6: వర్తమాన ఆర్థిక సంవత్సరంలో మరో 48 స్టేషనులలో ప్రయాణీకులకు చల్లటి త్రాగే నీరు సరఫరా చేయటానికి రైల్వే అధికారులు ఉద్దేశించినట్లు తెలిసింది. నిదుడు 84 స్టేషనులలో ఈ ఏర్పాటు జరిగింది.

ఇప్పుడు ఏర్పాటు చేయదలచిన 48 కేంద్రాలలో దక్షిణ రైల్వేలోని విజయవాడ, నెల్లూరు, తెనాలి, గుడివాడ, ఆదోని, ధర్మవరం. ద్రోణాచలం, హిందూపురం, బుగల్‌కోట, గదగ్, మాయవరం, దిండిగల్, తిరునెల్వేలి, కన్ననూరు, కాలికట్ ఒల్వకోట, అరికిరి స్టేషనులు వున్నాయి.

ప్రకాశం & పొట్టి శ్రీరాములు మెమోరియల్ టోర్నమెంట్సు. ఒంగోలునందు మే 4 వ వారములో జరుగును. ఈ సందర్భమున ఆటల, నాటక, నాటికల పోటీలు నిర్వహింపబడును. ఎంట్రీలకు ముగింపు తేది మే 15. వివరములకు: కార్యదర్శి, మండల యువజన కాంగ్రెసు, ఒంగోలు.

పాలిసీపోయింది

గుంటూరు, తాలూకా ఆఫీసు గుమాస్తా శ్రీ జి. వెంకటేశ్వర్లు జీవితంమీద భారత ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్, ఢిల్లీవారు జారీచేసిన నెం. 154290 పాలిసీ పోయినదని నోటీసు వచ్చినందున, యీ ప్రకటన తేదీ మొదలు ఒక నెలలోగా దుట్టి ఆక్షేపణలు రానంతటదూప్లికేటుపాలిసీజారీచేయబడును.

ఎం. ఎల్. అగర్వాల్.
అప్రయిజర్.
భారత ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్.
ఢిల్లీ, తే. 3-5-58.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

పనిపేరు:- మైనింగ్ ఇన్‌సిట్యూట్ బిల్డింగులు కట్టించుట - గూడూరు - నెల్లూరుజిల్లా.

సూపరింటెండింగ్ ఇంజనీయరువారి ఆఫీసులో తే 14-6-58 ది పాయంత్రము 4 గంటలకు, పై పనికి "లంప్ సమ్" కాంట్రాక్టు ఫారములో టెండర్లు తీసికొనబడును.

టెండరు డాక్యుమెంట్ల దరఖాస్తుకు ఆఖరు తేది } 4-6-58
టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 10-16 న.పై.
టెండరు ధరావతు రుసుము రు. 6,250/-
అదనపు హామీ రుసుము రు. 6,250/-

సూపరింటెండింగ్ ఇంజనీయరు,
నెల్లూరు సర్కిల్.

టెండరు నోటీసు

పాలకొల్లు మునిసిపాలిటీ

పాలకొల్లు వాటర్ వర్క్సుకు అవసరమైన యీ క్రింది పాత్రగి సప్లయి చేయుటకు నీలు చేసిన టెండర్లు యీ క్రింది పంతకందారులకు 21-5-58 తేదీ సా॥ 4 గంటలకు ముందుగా చేరగలట్లు పంపగోరదమైనది. టెండరు ఫారములు కావలసినవారు 19-5-1958 తేదీ వరకు ఒక్కొక్క అయిటమునకు ఫారం 1కి॥ రు. 1 వంతున చెలించి పొందవచ్చును.

1. నూనెలు, గ్రీస్ వగైరాలు సప్లయి చేయుట-వాటర్ వర్క్సుకు.
2. సల్ఫేట్ ఆఫ్ అమోనియా లిక్విడ్ క్లోరిన్ సిలిండరు, బ

గవర్నమెంటు ట్రయినింగ్ కాలేజి.
రాజమండ్రి.
యం. ఇడి. కోర్సు - 1958-59.

ఈ కాలేజీలోనున్న యం. ఇడి. కోర్సులోగాని, కర్నూలు గవర్నమెంటు ట్రయినింగు కాలేజీలో ప్రారంభింపబడనున్న యం. ఇడి. కోర్సులోగాని, చేరగోరువారినుండి దరఖాస్తులు 1-6-1958 తేదీ వరకు తీసికొనబడును. కనీసపు ప్రవేశార్హతలు:- (1) ట్రయినింగుయందు డిగ్రీ (బి. ఇడి. లేక దానికి సమానమైనది) (2) రెండు సంవత్సరముల బోధనానుభవము. ఈ కోర్సునకు జీతము (ట్యూషనుఫీజు) లేదు. కోర్సులో చేరినవారిలో ఉత్తములుగా పరిగణింపబడు విద్యార్థులకు నెలకు రు. 50/- చొప్పున 10 నెలలు విద్యార్థి వేతనము లివ్వబడును. 50. వయస్సు పైచిలు చెల్లించి, కాలేజి ప్రిన్సిపాలు వారి ఆఫీసునుండి దరఖాస్తు ఫారములు తీసికొనవచ్చును.

కె. వి. పున్నయ్య,
ప్రిన్సిపాల్.

నోటీసు

ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలోని వర్సెస్ క్వార్టర్స్‌లో గ్రే. 45—70 గ్రేడ్‌లో హౌస్ కీపర్ ఉద్యోగానికి అభ్యర్థినుల వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆ భ్యర్థినులకు దగువ పేర్కొన్న యోగ్యతలు ఉండవలెను

1. ఆంధ్ర ప్రదేశ్ జన్మరాష్ట్రమై ఉండవలెను.

2. గృహశాస్త్రంలో ఎవ్వల్ విషయంగా మెట్రిక్యులేట్ అయి ఉండవలెను.

3. వయస్సు 25 నుండి 45 సంవత్సరాలమధ్య ఉండవలెను.

4. హౌస్ కీపింగ్‌లో అనుభవం కలిగి ఉండవలెను.

దరఖాస్తులు దిగువ పేర్కొన్న అధికారికి 15-5-58వ తారీఖు అంతకు పూర్వం గానీ అందవలెను. మే 20 వ తేదీ ॥ 10 గంటలకు ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో అభ్యర్థినులకు ఇంటర్వ్యూ జరుగుతుంది. అభ్యర్థినులు తమ సొంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

ఎం. బహదూర్ ఖాన్,
సూపరింటెండెంట్.
ఉస్మానియా జనరల్ ఆసుపత్రి,
హైదరాబాదు, దక్కన్.

ప్రకటన

విశాఖపట్టణం జిల్లాలో రెండోగ్రేడ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవులకు దరఖాస్తులు

విశాఖపట్టణం జిల్లాలో రు. 150-5-200 స్కేలులో రెండోగ్రేడ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవులు రెండింటికి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1958 ఆగస్టు 1 వ తేదీ నాటికి దరఖాస్తు దారులకు 34 సంవత్సరాల వయస్సు పూర్తికాకూడదు. అభ్యర్థులు కాదులో సభ్యులై ఉండాలి. క్రిమినల్ కోర్టులలో కనీసం మూడేండ్లు కాగా ప్రాక్టీసుచేసి అనుభవం గడించి ఉండవలెను. ప్రతిదరఖాస్తుతో పాటు రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ ట్రెజరీలో నైనా చెల్లించిన రు. 10 ల చలానాయనూ, క్రిమినల్ కోర్టులలో ప్రాక్టీసు చేసినట్లు రుజువు చేసే పత్రములనూ, వయస్సు ఋజువు పత్రములనూ జతపరచి పంపుకోవలెను. చలానా మరియు ఇతరపత్రములు జతపరచబడని దరఖాస్తులు త్రోసివేయబడును. దరఖాసులు స్వీకరించుటకు తుదిగడువు 22.5.1958.

(సం.) ఎన్. జె. కామత్,
కలెక్టరు. విశాఖపట్టణం.

చిట్ టెండరు నోటీసు

విశాఖపట్నం ఆంధ్రా వైద్య కళాశాలలో ఆశాటమీ బాకు తేప్ మెంటు లెవల్ పై పని పూర్తిచేసి నిర్మించుటకు టెండర్లు కోరబడుచున్నవి. యితర వివరములు:-

1. టెండర్లు స్వీకరించు అధికారి: సూపరింటెండింగ్ ఇంజనీరు, పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, ధవళేశ్వరం.

2. టెండర్లు పుచ్చుకొను ఆఖరు తారీఖు:- ది 27-5-58 సాయంకాలము నాలుగు గంటల వరకు.

3. టెండరు పత్రము ఖరీదు: రూ. 15.30 నయా పైసలు. రొఖముగా గాని, విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి, ఏరియాలోవున్న యే సబ్ ట్రెజరీలో నైనా పైపైకము 'డిమాండ్ రెమిటెన్సు'లో జమకట్టి గాని టెండరు పత్రములు పొందవలయును.

ఏ పరిస్థితులలోను పనరు పైకము వాపసు చేయబడదు.

4. ధరావత్తు కట్టవలసిన పైకము:- రూ 7050 లు చలానా పూర్వకముగా నేటు బ్యాంకులోగాని, లేదా విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ యింజనీరు వారి ఏరియాలో యున్న యే సబ్ ట్రెజరీలోగాని రెవిన్యూ డిపాజిటు జమకట్టవలయును.

5. టెండరు పత్రములు అమ్ముబడు తారీఖు:- ది 12.5.58 నుండి. ధవళేశ్వరము వర్క్సులో సూపరింటెండింగ్ ఇంజనీరు నుండి గాని విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ యింజనీరు నుండి గాని పొందవచ్చును.

6. కంట్రాక్టు ఫారము:- నెం 2.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
ధవళేశ్వరం వర్క్సులు.
ధవళేశ్వరము.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhuprasad.

పశ్చిమ గోదావరి జిల్లాలో పొగాకుపంట

జిల్లా క్రయవిక్రయ సంఘం కృషి

కాకినాడ, మే 4: పశ్చిమ గోదావరి జిల్లాలో 1955-56 సంవత్సరంలో 16,680 ఎకరాలలోను, 1956-57 సంవత్సరంలో 23,910 ఎకరాలలోను బాటు పొగాకు పండించారు. వర్జినియా పొగాకు 1955-56లో 28,098 ఎకరాలు, 1956-57 లో 20,210 ఎకరాలలో పండించారు పశ్చిమగోదావరిజిల్లా క్రయవిక్రయ సంఘ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపిరాజు 1957 సంవత్సరపు నివేదికలో ఈ విషయాలు వివరించారు. నివేదికలో యింకా యీవిధంగా తెలిపారు. "ఈ సంఘం యింతవరకు బాటుపొగాకు-వర్జినియా పొగాకు పంటలను జిల్లాలో క్రమబద్ధం చేసింది. కొబ్బరి, మిర్చి పంటలు వ్యాపారం క్రమబద్ధంచేసేందుకు ప్రభుత్వ వ్యవసాయశాఖ యీ సంవత్సరం ఫిబ్రవరిలో అనుమతి యిచ్చింది. 'పొగాకు ఉత్పత్తిదారుల సౌకర్యార్థం జిల్లాలో గిడ్డంగులు నిర్మాణం యింకా అవసరమని, ప్రభుత్వదృష్టికి తెచ్చాము. ప్రభుత్వం 'పబ్లిక్'గా కొంత, అప్పుగా కొంత మంజూరుచేస్తే ఒక నిర్దిష్టకాలంలో గిడ్డంగుల నిర్మాణం పూర్తవుతుంది. ఇది ప్రభుత్వ ఆలోచనలోయున్నది."

"ఈ జిల్లాలో 1955-56 లో బాటు పొగాకు 16680 ఎకరాలలోను, 1956-57 లో 28910 ఎకరాలలోను పండించారు. 1957-58 లో సుమారు 18800, ఎకరాలలోపంటపండించారు."

"ఈ బాటు పొగాకు పై పౌనుకు ఎక్సయిజ్ సుంకం అరుఆణాలు నుంచి ఎనిమిది ఆణాలువరకు పెంచడంవలన, పొగాకువకు విడుదల సౌకర్యం లేకుండుటవల్లనూ, యొక్కువ యొకరాలలో అధిక పంట పండించటంవల్లనూ నిల్వలు యొక్కువ నవి. రైతుల దుస్థితిని రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల, యితర వ్యాపారస్థుల దృష్టికి తెచ్చారు. దాని ఫలితంగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలనుండి సుమారు 1500 టుల పొగాకుకు ఈజిప్టు, బెల్జియం కొందలను దేశాలనుండి యొగుమతికి కేరాలు వచ్చినవి, ఈ పొగాకు అభివృద్ధి చెందవలె నంటే తిక్కువధర సిగరెట్ల వాడకంలో యుపయోగించు యేర్పాటు చేయాలి. ఎరువులవాడకం పథకం ప్రకారం ఎకరానికి రూ 35 లు కాక రూ 75 లు అప్పు రైతులకు మంజూరుచేయాలి. ఆ అప్పు పనూలు వారైనెలలో కాకి సెంబరునెలలో జరగాలి."

వర్జీనియాపొగాకు:

"1955-56 లో జిల్లాలో 28098 ఎకరాలలోను, 1956-57 లో 20210 ఎకరాలలోను వర్జీనియా పొగాకు పండించారు. 1957-58 లో 16,000 ఎకరాలలో పండించారని తెలియవచ్చినది.

శాస్త్రీయపద్ధతిని అభివృద్ధి పరచిన పొగాకు విత్తనములు 569 పొగాకు రైతులకు పరఫరాచేశారు. ఈ విత్తనాలు 10,000 ఎకరములలో పరిపోతాయి. ఈ పొగాకుపంట నాణ్యమైన పంటగా తయారుచేయడానికి, ఉత్పత్తి అధికం చేయడానికి, తెగుళ్లనివారణ మున్నగు పని రైతులకు ప్రచార శాఖల ద్వారా, కరపత్రాలద్వారా ప్రత్యేక శ్రద్ధ వహించి, సలహాలు యిచ్చిన, యిస్తున్న సంఘ కార్యదర్శి శ్రీ తాడిమళ్ల వెంకటేశ్వరరావుగారిని ప్రత్యేకంగా నివేదికలో అభినందించారు.

(స్వ. వి.)

ఐ. యల్. టి. డి. కార్మిక సంఘాలు

ఒంగోలు, మే 4. త్రోవంటు, మదిపాడు, టంగుటూరులలో ఉన్న ఐ. యల్. టి. డి. సంస్థకాళల కార్మిక సంఘాల పనను సూపథి ఈ నెల 1 వ మండివారిపాలెంలో జరిగింది. శ్రీ బి. వి. యల్. నారాయణ పతాకావిష్కరణ చేశారు. శ్రీ పి. వి. రాఘవయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ దాసరి నారాయణ ప్రసంగించారు. కార్మికులకు వైద్య సదుపాయాలు గురించి శ్రీ బి. వి. యల్. నారాయణ మాట్లాడారు.

ఆంధ్రలో సిగరెట్ ఫ్యాక్టరీ నెలకొల్పాలనీ, పదును చేసిన పొగాకును మాత్రమే ఒక విక్రయకేంద్రం నుంచి మరొకచోటకు పంపాలని కోరు తూ తీర్మానించారు. నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది.

అధ్యక్షులు: శ్రీ పి. వి. రాఘవయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ జాకెట్టి రంగారావు, శ్రీ బల్లూరి కోటిలింగం, కార్యదర్శి: శ్రీ బోడపాటి లక్ష్మయ్య, సంయుక్త కార్యదర్శి: శ్రీటి. గంగయ్య, కోశాధికారి: శ్రీ కొమ్మా. వెంకటేశ్వర్లు.

ఒంగోలువద్ద రైల్వే వంతెనకు ప్రారంభం

ఒంగోలు, మే 5: రైల్వేస్టేషనువద్ద నిర్మించిన వంతెనకు పశ్చిమ సేటు జడి శ్రీ సి. స్వామినాథరెడ్డి విన్న ప్రారంభించారు. శ్రీ ఆర్. యల్. నరసింహారావు స్వాగతమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకంగా రైల్వే ఉద్యోగాల నిర్వాయక సంఘం ఏర్పరచాలని కేంద్రప్రభుత్వానికి శ్రీ నరసింహారావు విజ్ఞప్తిచేశారు.

జనాబ్ యం. ఇస్మాయిల్ ఖాన్ 10 తోలాలలో ఈ వంతెనను నిర్మించినట్లు తెలిపారు.

నాగార్జునసాగరం ప్రాజెక్టు 'డామ్' కాలవల నిర్మాణం పని

అధికారులతో మంత్రి సమాలోచనలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 6: నాగార్జునసాగరం ప్రాజెక్టు "డామ్", కాలవల పని ఇంతవరకూ ఎంతెంత జరిగినదనే విషయమై నాగార్జునసాగరం ప్రాజెక్టు అధికారుల సమావేశంలో నీటిపారుదల సౌకర్యాలశాఖమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు సమాలోచనలు జరిపారు.

ప్రత్యేక ప్రధాన ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యగారి, నాగార్జునసాగరం కాలవల ప్రధాన ఇంజనీరు శ్రీ జి. ఎ. నరసింహారావు, పబ్లిక్ వర్క్సు శాఖ కార్యదర్శి శ్రీ వి. కె. రావు, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ దామోదర రెడ్డి, లెక్కలశాఖ ప్రధానాధికారి శ్రీ ఎ. ఎల్. పశ్చినాథ్ నాగార్జునసాగరం కాలవలపని పంగతిని మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు చూట్లాడారు.

నాగార్జున సాగరం కాలవ 28 వ మైలు దాకానూ, ఎడమకాలవ 25 వ మైలు దాకానూ తివ్వకం పూర్తిఅయినది. కుడివైపున 37 లక్షల ఎకరాల భూమినీ, ఎడమవైపున 5 లక్షల ఎకరాలనూ చదును చేసేపని పూర్తిఅయింది. కుడికాలవపై రు 1 కోటి ఖర్చుఅయ్యే బుగ్గవాగు డామ్ నిర్మాణం పని జరుగుతోంది. చంద్రబంగ అక్విడక్టు నిర్మాణం పనాహాలు జరుగుతున్నవి. కుడివైపు సారంగానికి ఇరుప్రక్కలా నూరు అడుగులలోతు గాడి తివ్వకం పని ప్రారంభిమైంది. ఈపనికి వచ్చిన టెండర్లను స్వీకరించారు. పని ప్రారంభిమైంది. ఎడమవైపున కూడా మైలున్నర సారంగం తివ్వవలసి ఉన్నది. ఆపనిని త్వరలో ప్రారంభించవలసి ఉన్నది.

ఆ తరువాత నాగార్జున సాగరం డామ్ నిర్మాణంపని పంగతిని ప్రధాన ఇంజనీరు శ్రీ జఫర్ అలీతో మంత్రి మాట్లాడారు. 1957-58 లో డామ్ నిర్మాణం పనికి రు 415 లక్షలూ, కాలవల తివ్వకం పనికి రు 880 లక్షలూ వెచ్చించారు. డామ్ నిర్మాణస్థలం వద్ద ఇప్పుడు దాదాపు 20 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈయేడు డామ్ నిర్మాణం పనికి రు 820 లక్షలు కేటాయించారు. కాలవల తివ్వకం పనికి ఈయేడు రు 880 లక్షలు కేటాయించారు.

క్రీడారంగం

ఆసియా ఆటలకు భారత హాకీ జట్టు

కెప్టెనుగా బల్‌బీర్‌సింగ్ ఎన్నిక

బొంబాయి, మే 6: టోక్యోలో జరిగే ఆసియా ఆటలపోటీలలో పాల్గొనే భారత హాకీజట్టుకు కెప్టెనుగా బల్‌బీర్ సింగ్‌ను భారత హాకీ సమాఖ్య మండలి ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ మండలినికొత్తగా ఏర్పాటుచేశారు. శ్రీ బల్‌బీర్ వయస్సు 33 సంవత్సరాలు. ద్వితీయప్రపంచయుద్ధానంతరం 3 ఒలింపిక్ ఆటలకు విజ్ఞప్త భారతజట్టుకు ఈయన నాయకత్వం వహించారు.

యల్. డబ్ల్యు. క్లాడియస్ (బెంగాల్ స్పోర్టింగ్) ను వైస్ కెప్టెన్‌గా ఎన్నుకున్నారు. శ్రీ గురుబక్సేష్ సింగ్‌ను మేనేజరుగా ఎన్నుకొన్నారు. మెల్బోర్న్ ఒలింపిక్ లో పాల్గొన్న భారత హాకీజట్టుకు మేనేజరుగా ఉన్న మెహాను ఈ జట్టుకుకూడా మేనేజరుగాఉండమని కోరారు కాని ఆయన అంగీకరించలేదు.

భీమవరం తాలూకా చిల్లర వస్త్ర వ్యాపారులు

భీమవరం, మే 5: తాలూకా చిల్లర వస్త్ర వ్యాపారుల సంఘ సర్వ సభ్య సమావేశం పట్టణ వాణిజ్య మండలి కార్యాలయం భవనంలో జరిగింది. నూతన సంవత్సరానికి అధ్యక్షులు బి. బంగారరాజు, టి. వంకన్నను ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.

తాలూకా కమిటీ ఏజంటు సంఘానికి అధ్యక్షులు బి. శ్రీరామమూర్తి, ఎస్. అప్పారావు, ఆడిటర్, ఉపాధ్యక్షులుగాను, శ్రీ కె. నరసింహమూర్తి కార్యదర్శిగాను నూతన సంవత్సరానికి ఎన్నికయ్యారు. ఈ సంఘ సమావేశం కూడా వాణిజ్య మండలి కార్యాలయ భవనంలోనే జరిగింది. (స్వ. వి.)

సభలు-సమావేశాలు

నెల్లూరుజిల్లా గూడూరులో ఈ నెల 11 వ ఆంధ్రప్రదేశ్ అర్థికపు కార్మికుల సంఘ కార్యవర్గం సమావేశమవుతుందని కార్యదర్శి శ్రీ పి. సి. సుబ్బయ్య తెలుపుతున్నారు.

ప్రకటనలు.

హిందీ డిప్లమా ప్రిలిమినరి పరీక్ష

1 మాత్రం.

ఆకాశవాణి

శుక్రవారం, మే 9

హైదరాబాదు

(405.4 మీటర్లు)

ఉ॥ 6.50 సుప్రభాత్ 7 తె వా 7-15 జి. వి. కే. పూపన్ పాహిబ్ బృందం 7.45 క. వా 8 ఆం వా 8-15 హిం వా 8.30 హిం సం పాఠం 8.45 ఫుజల్.

మ॥ 12-30 గీత్ 12 50 మ. వా. 1 శ్రీ సంపారీ 1.50 తె వా 2 విశ్వకవి కాశూర్ : హిందీ ప్రసంగం 2-10 ఉ. వా 2-20 సుగమ్ సంగీత్.

సా॥ 6 ప్రకటనలు 6-15 గ్రామసీమ 7 తె వా 7-15 ప్రసంగం కొడాలి ఆంజనేయులు 7-30 తిరుచిపలె 8-30 ఢిల్లీపలె 9 ఆం వా 9.15 ఉ వా 9-30 హిందీ ప్రసంగం 9-50 గాంధీ చర్చ 10 హిం కా సం 10-30 సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-40 భక్తి రంజని 7 తె. వా. 7.45 కె. వి. రెడ్డి 8 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 1 సుగమసంగీతం 1-30 శాస్త్రీయ సంగీతం 1-40 హిం. వా. 1-50 తె. వా.

సా॥ 6 ప్రకటనలు 6-15 గ్రామ. కార్య. 7 తె. వా. 7-15 ప్రసంగం 7-30 తిరుచిపలె 8-30 ఢిల్లీపలె 9 ఆం. వా 9-15 అన్నదాతి: నాటకం 9-50 కె. వి. రెడ్డి: ఫీచర్లు 10-30 సమాప్తి.

మద్రాసు (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతం 7 తుదిప్పాడల్ గర్ 7-15 తి. వా. 7-30 తిరుచిపలె.

మ॥ 1 గీతమాలిక 1-40 హిం. వా. 1-50 గీతమాలిక 2 తె. వా.

సా॥ 5-30 కిణ 5-45 తిరుచిపలె 6 భజన 6-15 తమిళ ప్రసంగం 6-25 వీణ 6 45 తిరువళ్ళూరు కిణ్ణన్ 7-15 తె. వా. 7-30 తిరుచి పలె 9 జంత్రి పమ్మేళం 9-15 రికార్డులు 9-30 సుగమ్ సంగీత్ 9-45 పాశ్చాత్య సంగీతం.

మద్రాసు (బి)

(211.3, 41-32 మీటర్లు)

ఉ॥ 6-50 'ఎ' పలె 7 తె వా. 7.15 వాద్యసంగీతం 7.30 'ఎ' పలె 8 ఆం. వా.

మ॥ 12 కార్మిక కార్య. 1 మాదర్ నిగప్పి 1.30 ఆం. వా. 1.40 గీతమంజరి 1-50 తె. వా.

సా॥ 5.30 పాశ్చాత్యసంగీతం 5-50 ప్రకటనలు 6 ఆం. వా. 6-15 గ్రామ. కార్య. 7 తె. వా. 7-15 ప్రసంగం 7-30 'ఏ' పలె 8-30 ఢిల్లీపలె 9 ఆం. వా. 9-15 ఆంగ్లప్రసంగం 9-30 తిరుచిపలె 9-40 గాజులవారి 10-30 సమాప్తి.

ఆకాశవాణి కార్యక్రమంమార్పు

మద్రాసు, మే 6: ఆకాశవాణి మద్రాసు కేంద్రం "ఎ" నుంచి రేపు రాత్రి 9 గంటలకు నిలయవిద్వాంసులు వేణువు వాయిస్తారు. గురువారం రాత్రి గం. 9-15 లకు మద్రాసు 'బి' నుంచి శ్రీ యస్. రాజం ఆంగ్లంలో ప్రసంగిస్తారు.

అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాలు

న్యూఢిల్లీ, మే 6: అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాలను ఒక్క ఢిల్లీలోనే కాక, ఇతర ప్రదేశాలలోకూడా జరపాలని నేడు లోక్ సభలో శ్రీ రంగాచేసిన సూచనను పరిశీలిస్తానని విద్యాశాఖా మంత్రి డా॥ శ్రీమాలీహామీ ఇచ్చారు. ఇందువల్ల దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఈ ఉత్సవాలను చూసే అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు.

మద్రాసు మార్కెటు

వెండి బంగారం ధరలు

మద్రాసు, మే 7:

పసరను (చిల్లరధర)	రు.	78 50
పెట్టా బంగారం (తులం)		115 50
నూపా బంగారం	రు.	114 50
నండి దమ్మిలు రెడి (100తు.)		200-50
నండి చిల్లరధర (తులం)		2-08

వేరుసెనగనూనె

(500 పౌనుల బారు కి 1 కి)

మద్రాసు గిడంగివద్ద చిల్లరగా ఎక్సైజ్ పెల్లర్ 3% యస్. యస్. వి. రెడ్డి రూ 807-00

(బారువ 1 కి రూ 25 ఎక్సైజు పన్ను అమ్మకాల పన్నుతో సహా)

వేరుసెనగపప్పు

(531 పౌనుల బారువ 1-కి)

(ఎండకారపు వేరుశెనగ పంట) రు. 149

కొబ్బరినూనె

(87½ పౌనుల డబ్బా)

కిలన్ యం. యస్. రూ 89 50
రాజా రూ 88 75
ఆరోస్ రూ 88-50

(అమ్మకంపన్ను అదనం)

ఆముదం

500 పౌ॥

సీగుపూరు	828

చక్కెర

(2 హం)

సామర్లకోట	78-63
మదింపు ఎక్సైజుడ్యూటి	29-12
మొత్తం	107 75
నైజాం	79-13
మదింపు ఎక్సైజుడ్యూటి	29-12
మొత్తం	108-25

"పట్నం" గ్రామ మునసబు హత్య

ఆనంతపురం, మే 6: కదిరిలోనూ కాపట్నం గ్రామమునసబు శ్రీ పట్నం వరపారెడ్డిని ఎవరో 8 లేదా పాయంత్రం 4 తేదీతో పొడిచిచంపారు.

(స్వ. వి.)

పొట్టి శ్రీరాములు స్మారక టోర్నమెంట్సు

గుంటూరు, మే 4: పొట్టి శ్రీరాములు స్మారక టోర్నమెంటు ఈ నెల 22 నుంచి ప్రారంభిమవుతాయని టేబుల్ టెన్నిస్, క్యారమ్సు, పోటీలు జరుగుతాయని వివరాలకు తమ పేర వ్రాయాలని కార్యదర్శి శ్రీ ఎ. రాధాకృష్ణరావు ప్రకటిస్తున్నారు.

న్యూయార్క్ దూది

జులై వాయిదా ధరలు

న్యూయార్క్, మే 6:

న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు నేడిచ్చింగా ఉన్నవి.

నేటి ప్రారంభిం ధర	86 42
ముగింపు ధర	86.32

నోటీసు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్

1. ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను సీలుచేసిన టెండర్లు శ్రీ నాగార్జునసాగర్ కుడికాలువ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే వారి ఆఫీసునందు (హిల్ కోటనీ, విజయపురి నార్తు) ది. 27-5-58 సాయంత్రం 4 గంటలలోగా తీసుకొనబడును
2. టెండరు షెడ్యూల్సు ఖరీదు సీల్డుటెండర్లతో రు. 15.30 (పదిహేనురూపాయల ముప్పది నయాపైసలు.)
3. టెండరు ఫారముల దరఖాస్తు ది. 13-5-58 లోపుగా పంపబడెను.
4. టెండరు ఫారములు ది. 18 5-58 తరువాతి యివ్వబడును.
5. కంట్రాక్టు ఫారము. L. S.
6. టెండరు ఫారముల ఖరీదు శ్రీ పే అండ్ ఎకౌంట్సు ఆఫీసరు నెం. 3. విజయపురి నార్తు పేర చెలించి డ్రాఫ్టు ఇచ్చి టెండరు ఫారములు తీసుకొనవలయును.

సీరియల్ నెంబరు.	పనిపేరు.	ఎర్నెస్టుమని డిపాజిట్	సెక్యూరిటి డిపాజిట్	కాలపరిమితి.
1.	నాగార్జునసాగర్ కుడికాలువ మై. 27/0 నుండి మై. 27/3 వరకు త్రివ్వుట.	రు. 14,400	రు. 14,400	12 మాసములు.
2.	నాగార్జునసాగర్ కుడికాలువ మై. 27/4 నుండి 28/0 వరకు త్రివ్వుట.	13,000	13,000	12 మాసములు.

(సం) యం. ఎ. రహమాన్,
సూపరింటెండింగు ఇంజనీరు, నాగార్జునసాగర్ రైటుకెనాల్ సర్కిల్, గుంటూరు.

2 వ. వారం

విశాలాంధ్రలో విజయవంతంగా నడుచుచున్నది!



పాన్నలూరి బ్రదర్స్‌వారి

రోజు

అంజలీదేవి..రామారావు..రాజసులోచన
రేలంగి..రమణారెడ్డి..ముక్కామల.

డైరెక్షన్: K. కామేశ్వరరావు

పూర్ణా రిలీజ్

STUDIO Mitra

CHARU

ఆరోగ్యమునందు ప్రీతిగలవారు, ఎల్లప్పుడూ

లైఫ్‌బాయ్‌తో స్నానముచేయుదురు

గృహమందు నివసించియుండే వారందరూ, పిల్లలుగాని, పెద్దవారుగాని మనోల్లాసంగా వుండునదే నిజంగా ఆనందయుతమైన గృహము. ఆరోగ్యవంతులనుండియే మనోల్లాసము వెలువడును. ఎటువైనా, మురికి ఆరోగ్యానికి విరుద్ధము ప్రమాదము. మనమెంత జాగ్రత్తగానున్నప్పటికీ మురికినుండి తప్పించుకోలేము - మురికిలో వ్యాధికారక క్రిములుండును. లైఫ్‌బాయ్ సబ్బు మురికియందలి అ క్రిములను కడిగివేసి మీ ఆరోగ్యమును కాపాడును.

ప్రతిరోజూ లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానమువేసి మురికిలోని క్రిములవారి నుండి మీ ఆరోగ్యమును కాపాడుకోండి, అది మిమ్మలను ఎంతో హాయిగానుంచును!

L 271-X 52 TL

లండాయిలోని హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారిచే తయారు చేయబడినది